పెద్ద కథ

# ఫార్వర్డ్ మార్చ్

నవ సమాజ నిర్మాణానికి, నవ్యసమాజ పురోగమనానికి కరదీ: కలు రహదారులు .

ప్రతిదేశానికి, ఊరి , మనిషికి వున్న చరిత్రలా, ఆ ఊరి రోడ్డుకు రమ్యమైన చరిత్ర వుంది. మౌర్యసామ్రాజ్యాధినేత, కళింగ యుద్ధ విజేత, ప్రియదర్శినీ ॰ మధేయుడైన అశోకచక్రవర్తి వేయించిం దంటారు ఆ బాటని ( వునా, కాదా అని చరిత్ర పుటలు తిరగవెయ్యనక్కర్లేదు. ఒ పారి రోడ్డును చూస్తే అప్పుడెప్పుడో అశోకుడు వేయించిందేన: అర్థమవుతుంది. పురాతన వస్తువులను, తాళపత్ర గ్రంధాలను, శిల్ప శిధిలాలకను జాగ్రత్తగా ట్టి పెట్టినట్లు, రిపేర్ల పేరట ఆధునికత్వ ) పూతలు పెట్టాక అసలును సిసలుగా చూసుకొంటోంది ఆఊరి మునిసిపాలిటీ. అశోకుడు వేయించిన అశోక పథము, బాద్షా బాల న్ బాటగా వెలసి, విక్టోరియా వీధియై విరాజిల్లి, మహాత్మాగాంధీ : ర్గంగా మారిపోయినా, దాని వ్యక్తిత్వం నిలచి వుండేలా నిరంతర ృషి సల్పుతోందావూరి మునిసిపాలిటీ అక్కడక్కడా అలంకారపు అందాల నద్దుతోంది. ఆ తకని అందాల అలంకారపు భాగంగా మార్గ )కూడలిలో మహాత్మాగాంధీ భూస్థాపితం చెయ్యబడ్డాడు.

మౌర్యసామ్రాజ్య మహారధికులు రధచక్రాలు తుర్లిన ఆ మహాపథంలో విజయనగ వీరుల మత్తగజాలు ఘీంకారాలు సల్పి సాగిన మహిత మార్గంలో, సామాన్య ప్రజ నడవటం కష్టమే మరి! మేలు జాతి అశ్వాల్లా ఉ వాటున ఎగరటానికి ప్రయత్నించటం అత్యాశే! గోతుల్లో పడి ఎ: రో త్రవ్విన గోతుల్లో మేము పడ్డాం అని ఏడ్వటం తెలివి తక్కువ తనమే!


రోడ్లో నడవాలంటే అంగుళపు మందపు డావులుకావు- చెడని సెన్సు వుండాలి. ) గోతిలోంచి ఎలా బయటికి రావాలో తెలిసి వుండాలి. పట్టు వదలని విక్రమార్క సాహసం వుండాలి. మెకానిక్ ల షాపులు, డాక్టర్ల క్లినిక్ లు ఎక్కడున్నాయో ఎరిగి వుండాలి. ఓర్పు, నేర్పు చేవ, తెగింపు, సాహసాలే కాదు, వాటిని మించిన క్షమ వుండాలి. ఇ ) లేకపోతే--

× × ×

'రోడ్ సెన్సు లేదంటావ ?" అని విసు పోయాడు. విశాల భారత దేశపు వినమ్ర పౌరుడు, అప్పర్ మిడిల్ క్లాస్ అర్థరథ మహారధుడు విశ్వనాధరావు! "రోడ్ సెన్సే కాదు-కరెంట్ సెన్సు, వాటర్ సెన్సు, మనీ సెన్సు, ము నష్టపు కామన్ సెన్సు కూడ లేవు మీకు" అంది అతని అర్ధాంగి అరవిందలోచన.

అందాల అరవిందకు, అందమైన లోచనాలతోపాటు సులోచనాలు కూడ వున్నాయి. ముప్పైమూడేళ్ల వయసుంది. వయసు తెచ్చిన హుందా వుంది. మూడు ముళ్లు వేయించుకొని, మూడునాళ్ల ముచ్చట తీ కముందే ఆమె పతిదేవుడిని పసందుగా పసికట్టేసింది. ఇంజినీరిం గ్ చదువుకొన్నా ఇంగితమెరగని వాడని, ఇంపుగా ఇంగ్లీష్ మాట్లాడి ా ఇగి విట్టేనని, శృంగార మొలకబోసినా సిగరెట్లు వాసనల వాడని నిర్ణయించింది. అనుభవం పెరిగే కొద్దీ, నాలుగు వేల సంపాదనలో నాలుగోవంతు పాకెట్ ఖర్చు గాడని, ఫ్యాక్టరీకి వర్క్సు మానేజరే గాని ఇంటివర్క్ తెలీదని, చిక్కు సమస్యలని చిటికెలో విప్పగలడుగాని, చిక్కుడుకాయలు తేడేడని తెలుసుకొంది. కంపెనీవారు యిచ్చిన కారుకు, పెరిగే ధరల పెట్రోలు తాము పోయించుకోవాల్సి రావటం, వాళ్లు పెట్టించిన పని చెయ్యని ఫోనుకు తాము బిల్లులు కట్టాల్సి రావటం, మాటకారి కాని తన మొగుడి చేతకాని తనమే నన్ని నిశ్చయాని కొచ్చింది. టి.వి. ఫ్రిజ్ లు అమరినా, నౌకర్లు చాకర్లు లేని తీరిక దొరకని బ్రతుక్కు, బరువు బాధ్యతలనొదినేసి అర్ధరాత్రి దాకా ఫ్యాక్టరీలో పడివుండే పతి దేముడే కారణమని సకారణంగా కనుక్కొంది.

అప్పటి నుండి ప్రారంభించింది ఆమె నిరవధిక పోరాటం! ఈ పోరాటం, తనను తన పిల్లలను కాపాడుకోటానికని, సంఘంలో తమ స్థానం వీడిపోకుండా వుండటానికని ఆమె మనసా, వాచా నమ్మింది. అందుకే ఆమె లేటయినా మొగుడికి లెంగ్తీ లెక్చర్లు యిచ్చింది. అరువుగా వచ్చిన అంబాసిడర్ అండజూసుకొని, అప్పర్ క్లాస్ వాడివై పోయావనుకోకండి. ఎరువు ఫోను చూసుకొని పై క్లాసు వాడి ఫోజు కొట్టకండి. ఇలాగే డబ్బు తగలేస్తూ దగుల్బాజీ రాగాలు పాడితే, ఎప్పుడో రిటైరైన ఒక నాడు, కమ్మగా కారు లాగేసు కొంటారని, ఫోను పీకేస్తారని, అద్దె ఇంట్లోంచి మెడబట్టి గెంటుతారని,



అటు తరువాత పర్ణ కుటీరాల్లో పడివుండాలని పదేపదే చెప్పింది. పది పైసలు వెనకెయ్యక పోతే పతనం తప్పదని, ఆశయాల గొడుగు పట్టుకుంటే, ప్రశ్నార్థకపు వంకర కర్ర చేత మిగులు తుందని, నేర్పుగా పనులను జరిపించుకోలేకపోతే తీర్పుల దాకా వస్తుందని ఆమె భర్తకు భోధించింది.

సిగరెట్లు తగలెయ్యకంది.
తొందరగా ఇంటికి తగలడమంది.
పిల్లలకు పాఠాలు చెప్పమంది.

డబ్బులు దండగ చెయ్యకని ఏ ాల నూరింది.

ఆమె అలా చెప్పినపుడె ్ వర్క్స్ మానేజర్ విశ్వనాధరావు, ఎమ్.డి. కేసి చూసినట్లు చూసే ాడు. శ్రద్ధగా విని తలూపే వాడు. రెండు రోజుల్లో తల తిరిగి, తో జాడించి, మొహాన గ్రీజు మరకలతో మూతిన మండే సిగరెట్ తో ర తి తొమ్మిదింటికి కారు దిగేవాడు.

అతను తన ఊహల్లోని ఊహాసుందరి, ఉన్మత్త రాగిణిగా ఎలా మారిందోనని, కమనీయకంతి లహకంఠిగా కన్వర్టు, ఎలాగైందోనని తెలీక తికమక పడేవాడు. మోక ళ్ల దాటే ఒకప్పటి ఆమె వాలుజడ పీపున ఎక్కినా, పిడికెడు నడుఃు పీపాలాయైనా బాధపడలేదుకాని, సరిగమల నిలయమైన ఆమె స ్వరం, పరుషోక్తులని సప్తమస్వరంలో పలుకులోంటే, తల్లడిల్లి పోత ాృాడు.

ఎస్కేపిస్టుగా మారిపో గా "అది సరే కాని, ప్రస్తుత సమస్య ఏమిటి?" అనే వాడు. అతను కర్మాగారంలో కార్మికనాయకులను యిలానే కదలించి పారేస్తాడు.


అరవింద పర్టీకొట్టే ప శ్రమల యూనియన్ లీడర్ కాదు. హోంసైన్సు చదువుకొన్న పీ ుమన్ ! తప్పొంపులు, దాటవేతలు, ఇప్పటికే యిది మటుకు తేల్చే ్ంలే అన్న ఎత్తులు ఆమెకు కరతలా మలకాలు. భవిష్యత్ లో చెయా ల్సిన పనిని, భూతకాలపు చేతలలో, వర్తమానపు వాతలు పెట్టగలద ది.

"మొన్నరాత్రి కరెంట్ ోయిందా? ఏంచేశారు? - ఏడున్నరకి ఇంటికి వచ్చారు. అప్పటి దా , క్రొవ్వొత్తులు వెలిగించి మీ పేరు చెప్పుకొని దీపంపురుగులలో ఆ ుకొన్నాం. పోల్లో ఫ్యూజ్ పోయిందని మొత్తుకుంటున్నా వినక టార్ి లైట్ తో ఫ్యూజ్ బాక్స్ ముందు తందవాలాడారు. ఒక చేత్తో జ ్తు, మరో చేత్తో ఫ్యూజులు పీకి, 'పోల్లో ఫ్యూజ్ పోయిందోయ్' అన్నారు."

"తీసుకు వచ్చి ఫ్యూజ్ వేయించాను కదోయ్!"

"ఆ! పాతిక రూపాయ లిచ్చి! ఆ సంగతి చెబితే నేనే ఎక్కివుండే దాన్ని పోల్ ని! పా ికలో వాడుఫలాయనం చిత్తగించాక మళ్ళీ మీరు ఫ్యూజ్ బాక్స్ తో ఆ ద్దం చేశారు. ఫ్యూజులన్నీ కన్ ఫ్యూజ్ చేశారు. దీపాలు వెలిగినా నీళ్ల, ంపు పని చెయ్యలేదు! అసలు నా బాధంతా దేనికో తెలుసా ?"

దేనికని అతను అడక్ ా పోయినా, గ్రుక్కెడు నీళ్లకని ఘంటాపథంగా దేముడింటి గ ంట కొట్టి గట్టిగా చెప్పింది.! ఆమె మాట ప్రకారం గ్రుక్కెడు నీళ్, డాబా పైని సిమెంటు తొట్టెడు, మరియు వరండా ముందును ్న కొళాయి ప్రక్కనున్న సంపు తొట్టెడు! మూడురోజుల కో ి మూతి విప్పుతున్న కుళాయి నీళ్ళని సంపులో నింపి, సంపు ో పై నున్న సిమెంట్ తొట్టిలోకి పంపి, మళ్ళీ సంప్ నిండేలా ూడకపోతే, రెండు రోజులనుంచి స్నానాలు మానేసి కూర్చోవాలి. ంప్ నిండే సూచనలు కనబడుతున్నా, నీళ్లు పైకి పంపే ప్రయత్నాల వ ుమ్మ చేస్తూ పంప్ ని కంపుకొట్టించిన ఇంజనీరు మొగుడు, వీధి ోని వీరాంజనేయులు షాపు ఎలక్ట్రీషియన్ని సకల మర్యాదలతో , స్తోత్రపాఠాలతో కార్లో కూర్చోబెట్టక వచ్చే విధానం అరవింద విమర్శ ుకు గురి అయింది. ఆ వచ్చిన వెధవ, స్విచ్ బోర్డు పీకి, వైర్లను కలగాప ులగం జేసి స్క్రూడ్రైవరు యివ్వండి, క్రిందపడ్డ స్క్రూ అందుకోం అంటుంటే, వాడి అసిస్టెంటుగా ఇన్సులేషన్ టేప్ తో అతను చే ిన ఇండియన్ డాన్సు, అరమండి వెయ్యక చేసినదని వాళ్లమం లా చెప్పింది. ఆఖరుకి గార పళ్లు బయటపెట్టి, మిస్టేకేమీ లేద మిస్టరీ అంతా ఫ్యూజ్ పెట్టక మర్చిపోవటమే అని వాడు తేలే స్తే మహదానందంతో మరో పాతిక




వదల్చుకొన్న మొగుడిని నువ్వేం ఇంజనీరువని ఛాలెంజ్ చేసింది. విశ్వనాధరావు తను మెకానికల్ ఇంజనీర్నన్నాడు. ఫ్యాబ్రికేషన్ లో స్పెషలైజ్ చేశానన్నాడు. వెస్టు జర్మనీలో ట్రెయినింగ్ అయి వచ్చానన్నాడు. కంటిడాక్టరు,పంటిడాక్టరులాగ, ఇందరు ఇంజనీర్లు వుంటారని తెలిసొచ్చిన అరవింద తను ఫ్రిడ్జ్ ని, టి.వీని చెడగొట్టలేదంది. వోల్టేజి ఫ్లక్చులేషన్ వల్లనే వాటి మతి తప్పిందన్న విషయాన్ని, సరిచేయ వచ్చిన, ఇంజనీర్లే చెప్పారు కదా అని దబాయించింది.వోల్టేజి యింతగా ఫ్లక్చ్వేట్ అవుతోంటే దేశంలోని యిన్నిరకాల యింజనీర్లంతా ఎలా చేతులు కట్టుకొని,నోర్లుమూసుకొని వుండలుగుతున్నారని ఆశ్చర్య పడింది. ఫ్రిడ్జ్ కి పెట్టినట్లు, ప్రతి ట్రాన్స్ ఫార్మర్ దగ్గిర, పడగ్గదిలోని పెద్ద బీరువా సైజు స్టెబిలైజర్ పెడితే సరిపోదా అని సలహాయిచ్చింది.

వాటర్ బిల్ విషయంలో అరవింద అంతగా హైరానా పడి పోవటానికి తగు కారణం లేక పోలేదు. పంపు పనిచేసినా, గంగబిల్లు చెల్లించక పోతే పంపునీళ్లు కట్టింగుల పాలై బంద్ అవుతాయి. చెల్లించాలని చెడని క్యూల చేరి,కుళ్లినా. కిటికీ లోనికి గంగాధరుడు పాము బుసలుకొట్టి పాలాక్షనేత్రం తెరచి కిటికీ యివతల అరవింద వాళ్లు మండించాడు. గతించిన సంవత్సరపు గంగపాలయిన గంగ బిల్లుల రసీదులు చూపితే కాని ఇప్పటి ఈ గంగమ్మ బిల్లు కళ్ల జూడనన్నాడు. నవసంవత్సర జలగ్రహణాల జలరసీదులు రెండు విడుదల చేసినా, తృతీయ బిల్లుకిదే తుది రూలు అన్నాడు. పాతకార్డు రసీదు పారేసుకొంటే పరితపించాల్సింది తను కాదన్నాడు. మీపై దయదలచి గత సంవత్సరపు జాతకాన్ని మటుకు అడిగాను గాని, గతించిన అన్ని సంవత్సరాల జలగ్రహణాలకు ఎందరినో గురిచేశాను అన్నాడు. గతజల సేతు బంధనాలు చెయ్యక తప్పదన్నాడు. హెడ్డాఫీసుకు వెళ్లి గత సంవత్సరపు గంగ బాకీ గడువులో తీరిందని గట్టిముద్ర వేయించుక రమ్మన్నాడు. గట్టి ముద్రకై మిట్ట మధ్యాహ్నం పెద గంగ కార్యాలయానికై చేరుకుంటే అక్కడి గంగన్నలు, గంగమ్మలు పెదవి విరచారు. ఫలానా కాలనీ, ఫలానా క్రాస్ గంగలకు, వ్రాతలకు, చేతలకూ కారణభూతుడైన ఫలానా భగీరధరావు భవ్యదర్శనంలోకాని పని కాదని, ఆ దర్శనభాగ్యం నాలుగున్నరదాకా అవదని సెలవిచ్చారు.

## ఎమ్.ఆర్.ప్రసాద్

నాలుగింటికే, ఆవిడ నెంవు తప్పేలా కార్యాలయం కట్టేశారు. ప్రతి ఉదయం పంపుహౌస్ దగ్గిర పడివుంటే ఏదో ఒక ఉదయాన సూర్యోదయమై, భగీరథ దర్శనం కలిగి తృష్ణ తీరుతుందని అభయమిచ్చి వెళ్లారు. ప్రతిఉదయం పంప్ హౌస్ దగ్గిర పడివుండలేక, పతిదేముడినే పట్టుపట్టింది. అరవింద. మళ్లీ పాలిక పొదిలించాక పనిచేసుక రమ్మంది. పాలికలు లేకుండా మొగుడి జేబులు తనిఖీ చేసి, కార్లో కూర్చోబెట్టి, కాంపౌండ్ బయటకి కారు తోసింది. వీధిలో ఆపి, ఎట్టి పరిస్థితిలోను, విషయాన్ని కంపుకొట్టించి, కాంప్లికేట్ చెయ్యకండని నొక్కి చెప్పింది. చేస్తే ఊరుకోనని బెదరించింది. గంగాభగీరథ ప్రయత్నాలలో, గది ముందు దర్వాను, గదిలోని ఆఫీసరు, గద్దించే గుమాస్తాలు, గద్దల్లాంటి సైంధవులని, వారిని గమనించి సాగమని అంది. ఏ గాడిదతో అవసరం వొస్తుందో అంటూ అలా అన్నంత మాత్రాన దోచిపెట్టి దోపిడీల పాలుబడకంది.

బిందె మోస్తున్నట్లు, బిల్లుల భారంతో అతి నెమ్మదిగా అంబాసిడర్ గాంధీ మార్గపు గతుకుల వైపు గమనమై పోగా, కడవెడు కలతలతో, కంపిస్తున్న కరకమలాలతో పిల్లల అట్లాసులోని భారతదేశపటం చింపి పూజామందిరం చేరుకుంది అరవింద. ధూపదీపనైవేద్యాలతో, అగరొత్తుల వాసనలతో, పూలపత్రాలతో, మందాసములో రక్షణన్ని, దేవతలు, దేవుళ్ళూ ఇంటిని, ఇల్లున్న దేశాన్ని కాస్తున్నారు. వారి మధ్య భవితవ్యపు రక్షణకై భారత దేశపటాన్ని వుంచింది. కిరీట ధారిణియైన భరతమాత ఆ పటం మధ్యలో ప్రత్యక్షం కాగా, చేతులు జోడించి అనుకుంది అరవింద "అమ్మా! భారతీ- మమ్మల్ని దీవించు. కరెంటు కోతల పాలుజెయ్యక, నీటి ఎద్దడిన పడవెయ్యక, లంచాల రంపాల గురి చెయ్యక రక్షించు! మా మార్గాలు ప్రగతిపథాలయ్యేలా ఆశీర్వదించు తల్లీ!" అని.

"ఈ సమస్యల కన్నింటికీ నేను సులువైన పరిష్కార మార్గం చెబుతాను" అన్నాడు మెడికల్ రిప్రజెంటేటివ్ రమణమూర్తి!

అలా అన్నప్పుడు, రమణమూర్తి రమణమహర్షిలా కనబడ్డాడు సుమలతకు. సుమలత ఘనత వహించిన ముక్కూ, మూతుల డాక్టర్ ముత్యాలరావు ముద్దుల పట్టి! ఇరవై మూడేళ్ళ ఇందీవరాక్షి! వరుసగా ఆమె పెట్టిన వర పరీక్షలలో, పెళ్ళి కొడుకులందరూ పరాజితులై పోగా, స్వయంవర సంయుక్తలా పూలహారం పట్టుకొని, పృథ్వీపతి కాకపోయినా రమణమూర్తి పతిగా పనికి వస్తాడా అని పరిశీలిస్తోంది. ప్రస్తుత పరీక్షలో రమణమూర్తి గాటుదేలి పోతుంటే,సమస్య తేలికైనట్లనిపించి, తియ్యని తలపుల, తలంబ్రాల మునకల తేలుతోంది సుమలత!

ఉదయం ఎనిమిదింటి ప్రాంతాల్లో వాళ్ళిద్దరిపుడు పార్కులో పచ్చని గరిక మీద ప్రక్కప్రక్కగా కూర్చుని వున్నారు. రమణమూర్తి ఉద్యోగ ధర్మమా అని ఉదయ సంధ్యలు తారుమారుగాగా, ఉద్యానవనంలో, ఉషోదయ కాలాన కలుస్తుంటారు వాళ్లు. ముత్యాల కాలనీ చివర్లో వున్న ఈ ఉద్యానవనం పేరు ముత్యాల పార్కు. దాని ఎదురుగా వున్న బాట, ముత్యాలు దుల్లేలా ముచ్చటగా సింగారింపబడిన సిసలైన సిమెంటు బాట! మూడంకె చుట్టి, వోవర్ బ్రిడ్జిపై పిల్లి మొగ్గ వేసి, ముత్యాలరావు మూడంతస్తుల మేడ ముందు మేనిపాన్పు పరచి, గతి తప్పి గాంధీమార్గాన్ని చేరు కుంటుందా మార్గపథము. సిమెంటు బాటకు, అందులోని సిమెంటు తొట్లకు, అక్కడి తోటకు, తోట అవతలి సిమెంటు ఫ్యాక్టరీకి ముత్యాల పేర్లు రావటానికి ముత్యాలరావే కారణం!

ఒకప్పుడు ముక్కు, మూతుల ముత్యాలరావు పేషంట్ల రోగుల మటుకే లెక్కబెట్టాడు. రక్త పరీక్షలతో వాళ్ల రక్తం కళ్ల జూశాడు. మల మూత్రాలు మథించి మర్సిడెజ్ కారు కొన్నాడు. బంగాళా కట్టాడు. బొచ్చుకుక్కలని, బాంకు బ్యాలెంసులనీ పెంచాడు. బ్లాక్ మనీ స్లైబ్యాకుల తేలాడు. ఇంగితమెరిగిన ముత్యాలరావు ఈ పసుపుసంచీ, పసుపుబట్టలు తొడిగి, పచ్చ కంకణం కట్టి పదిలంగా, పకడ్బందీగా చేసినా, అసూయని కేంద్రంగా చేసుకున్న అస్మదీయులు కొందరు దాడులు జరిపారు. మర్సిడెజ్ మరల ఏకి, సీట్లు కుళ్ళు బొడిచి, అందులోని నోట్ల కట్టలని, కమ్మగా కట్ట కట్టుకు పోయారు.

---

# శ్రీరమణ

## స్వ.ప.

పుట్టిందీ పెరిగిందీ మహాకవి శ్రీ శ్రీ పుట్టిన చోటుకి దక్షణ దిశగా సరిగ్గా 1?8 కిలో మీటర్ల దూరాన-

దివిసీమ తుఫాను వచ్చిన రోజుకి వారం ముందు మా పెద్దబ్బాయి మూడో పుట్టినరోజు. వాడు పుట్టేటప్పటికి నా వయస్సు ఇరవై నాలుగు. బ్రహ్మానంద రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన మూడో సంవత్సరంలో ఎస్సెల్సీ ప్యాస్ అయ్యాను. పెళ్లి అయిన కొత్తలో రాసిన ఉత్తరాలు చదివి ముగ్ధురాలై - "ఏవండీ ప్రతి అడ్డమైన వాళ్లూ పత్రికలకి రాస్తున్నారు కాదా - మీరు మాత్రం ఎందుకు రాయకూడదు? పైగా మీ దస్తూరి ముత్యాల కోవలా వుంటుంది కూడాను" అని శ్రీమతి రాచి రంపాన పెడుతుంటే అప్పట్నుంచీ అవిశ్రాంతంగా అవీ యివీ అని లేకుండా అదీ యిదీ అని లేకుండా రాస్తూ వస్తున్నాను.

నా మనసు అంచుల్లో, గుండెపొరల్లో మానవత పుష్కలంగా వుందని మిత్రులు అంటుంటారు. ఎందుకేనా మంచిది ఇ.సి.జి. తీయించు కోమన్నారు.

నా రచనల ద్వారా యీ సమాజంలో ఒక్కరినైనా మార్చకలిగితే - ఒక్కరినైనా కంటతడి పెట్టించ కలిగితే - ఒక్కరినైనా నవ్వించ కలిగితే నా లక్ష్యం నెరవేరి నట్టే! అంత వరకు నిరంతరం... ఇంతే!

(దీనికి బదులుగా నేను మారాననీ, నేను కంటతడి పెట్టాననీ, నేను నవ్వాననీ వందలాది వుత్తరాలు ఆ స్వపరిచయస్థుడికి అందాయి)

---

బయోడేటాలో కొందరు మరీ బడాయిగా రాస్తుంటారు - కొందరు పజిల్స్ లాగా. అందులో పెద్ద తిరకాసులు దేనికో మనకి తెలియదు. ఆ బాపతులకిది పేరడీ-

-రచయిత

రాజకీయాల ఎబిసీలు అప్పటికి తెలిసి వచ్చిన ముత్యాలరావు పసుపు బట్టలని, పచ్చ కంకణాలని పీకేసి, మూతిపై కొట్టినట్లు మొహాన కళ్ళాపి చల్లినట్లు ఖద్దరు బట్టలు తొడగి, కస్తూరిబా మొగుడి క్యాప్ పెట్టేశాడు. వర్ణశాలలు తిరిగి, పతితుల జేరి పసిడి పలుకుల పగికి, హరిజన వాడల హరి నామ స్మరణలు, కార్మికులకు కరపత్రాలు పంచి, రమ్యమైన రాజకీయ ప్రధాన ముచ్చటైన మునిసిపాలిటీ చేరుకున్నాడు. ఛైయిరున్న ర్మన్ అయ్యాడు. చెడని దీక్షతో ఇంటి ముందు రోడ్డు రోలరుని దొడలాగించాడు. సిసలైన సిమెంటు బాట వేయించాడు. విద్యుద్దీపాలు ధగధగలు మెరిశాడు. కొళాయిల కొలువు తీరాడు. అతని ఇంటి ముందున్న రాస్తాలో యిప్పుడు రోల్స్ రాయిస్ వెడతాయి. సమ్మంలో మనుష్యులు కుక్కల్లా కాపలాలు కాస్తారు. పెరటి దారమ్మట పెన్నిధిని చేర వేస్తారు. అతని అడుగుల మడుగులొత్తి, మడుగుల కడకండ్ల కద్దుకుంటారు.

అవుతే - పండు వెన్నెలకి కాటుక రంగుల పులిమి, మెలి త్రిప్పిన ముత్యాలరావు మూతి మీసాలపై, నిలవని నిమ్మకాయ సుమతి! ఆగిపోయిన కక్కుల ఆమె కళ్యాణం ఆమడల దూరం దూసుకుపోతూ, దుర్గ గలిగిస్తోంది. ముత్యాలరావు తెచ్చిన ముచ్చటైన మేలి బంగారు సంబంధాలని ఆమె ముప్పై అడుగుల టెలిఫోన్ పోల్‌తో కూడా ముట్టటం లేదు సరికదా, అతని ప్రయత్నాలకి స్పీడ్ బ్రేకర్లా అడ్డుబడుతోంది. మరిపోగా, ముత్యాలరావు ముద్దుల పట్టికి మహిత బోధనం సలిపాడు

"మధ్యతరగతి వాడిని మెడకు కట్టు కుంటే మట్టగొట్టుక పోతావు. వాడి అవసరాలు అల్ప తరగతి వాడివి, ఆర్జన అధమ స్థాయిది. వాడింట్లో కరెంటు ఎప్పుడూ వుండదు. వాడి కొళాయిలో నీటి చుక్కకైనా కొరతే. వాడొక్క బూర్జువా! పెరిగే ధరల గురించి పెదవి విప్పలేడు - పెట్టి పుట్టిన వాడిలా పన్నులు కట్ట లేడు. ఆశయాలంటూ అఘాతాల జారి పోతుంటాడు. వీడికి రాజకీయ చైతన్యం లేదు. సామాజిక స్పృహ లేదు. కనక కటాక్షం లేదు. కండ బలం లేదు. వీడి జీవితమే కదనాని పొడగాటి క్యూ! అందులోకి నువ్వెందుకు దూరబడతావు" అని బుద్ధి చెప్పాడు.

కడగొట్టు వాడిని కట్టు కుంటే సంస్కర్తగా పేరొచ్చి, కండబలం పెరిగి, జనబలం చేకూరుతుందన్నాడు. ఇన్‌ఫ్లుయెన్స్ వున్నవాడిని చేసుకొంటే ఇంప్రూవ్‌మెంట్ వుంటుందన్నాడు. వీళ్లిద్దరిలో ఎవర్నైనా తన తరువాత ఛైయిర్మన్‌గా, ఆపై ఎం.ఎల్.ఏగా చేసెయ్య వచ్చునన్నాడు. మధ్య తరగతి వాడిని అందునా మధ్యమ- మధ్య తరగతి వాడిని కట్టుకుంటే, మదరిన్‌లా కట్నంకోసం కాల్చి చంపుతుందన్నాడు.

ఆఖరికి విసుగేసి "సరే! వీడితో తిరుగుతున్నావు. అప్పుడే పెళ్లి పెటాకుల దాకా పేచీ లాగకు. పూసుకు తిరిగినా, పార్కుల్లో గెంతినా పరీక్షించటానికి, ఆలోచించి నిర్ణయించు కోటానికి పట్టుమని పదిరోజుల సమయం వుండనివ్వు. ఆటు తరువాత నీకే తెలిసి వస్తుంది" అన్నాడు.

తనకి డబ్బున్నపుడు తను కట్టుకోబోయే వాడికి లేకపోతేనేం అని సుమతి ధీమా. ఏ తరగతి వాడైనా ఎర్రగా, బుర్రగా వున్నాడన్న తన్మయత్వం. అలాగంటే సుమతికు తరగతుల తారతమ్యాలు తెలీదని కాదు. బాగానే తెలుసు. తెలియవలసినప్పుడో తెలిసిపోయినా, తండ్రికి తెలియక తనయకి తెలిసిన రహస్యం - తరగతుల తారతమ్యమే తనకి అందలం పడుతోందని, అందులో మధ్యతరగతే ముఖ్యమైనదనీ! తన కనుసన్నలలో మెలగి, మురిపాలమేలా పొగడి, తబూపి తందానాలు

# అమ్మకావాలా? నాన్న కావాలా?

కొండేపూడి నిర్మల

కన్నీళ్ళొకటి సతాయించబట్టి
వెక్కిళ్ళొకటి చప్పుడు చేయబట్టి గానీ
అమ్మ కావాలా?
నాన్న కావాలా?
అనే ప్రశ్నకి ఇద్దరూ వద్దనే జవాబు ఎప్పుడో చెప్పేసేదాన్ని
ఒకటి కాలేక పోయినా రెండు ప్రపంచం ముక్కల మధ్యా
అనాకర్షకమైన ఇనప తీగల మధ్యా
పట్టి గులక రాళ్ళ మధ్యా
వంతెనగా కుప్ప కూలిపోయాక
కథల్లోంచీ ప్రకటనల్లోంచి
కత్తిరించి దాచుకున్న హాపీహోమ్ బొమ్మల్ని
ఏ గౌను తొడుక్కోవాలో ఆలోచించనవసరం లేని
పసి లాలిత్యాల మిత్రుల్ని, వాళ్ళ అందమైన సోమరితనాన్ని
చూసి
కన్నీళ్ళొకటి సతాయించ బట్టి
వెక్కిళ్ళొక్కటి చప్పుడు చేయబట్టి గానీ
అమ్మ కావాలా?
నాన్న కావాలా?
అనే ప్రశ్న ఉరికొయ్యలా యిక వేలాడదీయొద్దని చెప్పేసేదాన్ని
బడికి పోనూ మిగిలిన సమయమంతా
కొరికి వేసే ఏకాకి తనానికి ఎరనయి పోతూ
మీ హక్కుల ఆత్మ గౌరవాల భయానకమైన
ప్రకంపనలలో
ఆకలితో పట్టిన నిద్ర చెదిరి
కలగాపులగంగా ఏదో కొంత అర్థమయీ అవకా
బహుశా రేపెప్పుడో
ఈ సొంత అమ్మా రెడీమేడ్ నాన్నలలోనూ
లేదా
ఈ సొంత నాన్నా రెడీమేడ్ అమ్మల లోనూ
ముళ్ళ తీగలొక్కన దానిలా చిక్కుపడిపోతే
కర్ఫ్యూ వేళల కలిసిన బాధితుల్లా బతకాల్సి వస్తే
తనను ఆప్యాయించబోయే రెండు చేతుల్లోనూ
ఒకటి రబ్బరు లాంటి అపరిచిత స్పర్శనని ఖచ్చితంగా
తెలిసిపోయాక
కన్నీళ్ళొక్కటి సతాయించబట్టి
వెక్కిళ్ళొక్కటి చప్పుడు చేయబట్టి
అమ్మ కావాలా?
నాన్న కావాలా?
అన్న ప్రశ్నకి ఎవ్వరూ వద్దనే జవాబు ఎప్పుడో చెప్పేసేదాన్ని

పలకటానికి, మధ్య తరగతే వ ంచిగా తోచిందామెకు. తన కట్టూ, బొట్టూ, తీరుతెన్నుల విశిష్ట ఁలు వారి మధ్య విస్పష్టంగా నిలిచి పోగలవని. తనున్న పై తరగతి గుర్తింపుకు, గుర్తింపుకు మధ్య తరగతి వుండక తప్పదని ఆమె కనిపె ట్టేసింది.

అందుకే, సువిశాల నేత్రాల సుమలత తను నేర్చుకున్న కూచిపూడి మధ్యతరగతి మండువాలోనే ప్రదర్శిస్తుంది. తనలోని రసరమ్యరాగ సుధలని మధ్య తరగతి స్పంద ంబుధుల్లోనే వెదజల్లుతుంది. తను అల్లుతున్న వెన్నెల తీగమాలి లలో వారి కడగండ్ల కాటుక రేఖలు కలిపి కదంబం కడుతుంది.

తను కార్యదర్శియైన, మధ్యతరగతి మహిళామండలిలో, ఆ మధ్యాహ్నపు ఉపన్యాసానికి త ఎన్నుకున్న సామాన్యుం సమస్యలకి, రమణమూర్తి నుండి రస వత్త మైన పరిష్కార సూచనల నందు కోటానికి, అరమోడ్పు కన తో ఎదురు చూస్తోందామె - ఆ ఉషోదయంలో, ఉద్యానవనం లో!

ఉద్యోగాలంటూ మగవా ళ్ళు ఊళ్ళేలటానికి వెడితే, సమస్యలు ఇంటిపట్టునున్న పంకజాక్షుల పాలబడటం పరిపాటే! అవుతే ఇంట్లో ఊడిగాలు, ఊర్లో ఉద్యో లు వెలగబెడుతున్న ఉమన్ హుడ్ సంగతేమిటని ప్రస్తుత ప్రశ్న! ళ్ళ తలుపులు తాళాలు "డోర్ లాక్డ్" గా బిల్లుల్లో దర్శనమిస్తాం . వీళ్ళ లాగే తిరిగే వీళ్ళింటి మీటర్ల రీడింగ్‌లు నోట్ చేసుకో డవు. వీళ్ళు నోట్ చేసుక వెడితే ఒప్పుకోబడవు. పక్కింట్లో యిచ్చిన తాళాలు పనిచెయ్యవు. వీళ్ళు ఇంట్లో వున్నరోజు గ్యాస్ రాదు. గ్యాస్ వచ్చిన రోజు వీళ్ళు యింట్లో వుండరు. పిల్లల స్కూల్ సీట్లకి, పాఠ్యగ్రంథాల పరిగ్రహణలకు, ఫీజుల పేమెంట్లకి చాలని వీళ్ళ సెలవులు, నీళ్ళ బిల్లుల నుండి నీళ్ళు కలిపిన పాల రికార్డుల దాకా, రేషన్ కార్డుల నుండి వాటి క్యూల దాకా, సాగిరావాలంటే మెడికల్ సర్టిఫికేట్ల మెడపట్లు పట్టాల్సిందే. అటు తరువాత వీళ్ళకు రోగాలు రాకూడదు. తద్దినాలు తగలకూడదు. బంధుమిత్రుల రాకపోకలు, పండగపబ్బాలు వుండకూడదు.

అరడిపెట్టే ఈ సమస్యలని, తన ఉపన్యాసంలోనైనా, ఉదాత్తంగా పరిష్కరించాలన్న సుందరమైన ఆలోచన సుమలతకి కలగగా, సమస్యల పిల్ల మేఘాలని, దూదిగింజల్లా ఊదిపారేసే మలయపవనపు గిలిగింతలా, మెల్లగా నవ్వాడు రమణమూర్తి!

"వీధి వాడలకు, కాలనీకి, క్వార్టర్సుకు ఒక ఉద్యోగి నుంచాలి ప్రభుత్వం! ఎవరికి ఎప్పుడు తీరిక వుంటుందో అప్పుడు వచ్చి, రీడింగ్ చూసి, డబ్బందుకొని, రిసీట్లనిచ్చే అధికారం వుండాలి తనికి. కరెంట్ బిల్, వాటర్ బిల్, గ్యాస్‌బిల్లంటూ విడదీయకుండా అన్నింటికి అభయహస్తమిచ్చే అధికారం వుండాలి ఇతనికి. రేషన్ కార్డు, పాలకార్డుల గొడవలు, రైల్వే రిజర్వేషన్లు చూడగలగాలి యితను. ప్రభుత్వం భారం మోపకూడదంటే....."

"నయం! ఆ ప్రభుత్వోద్యోగి పప్పు బెల్లాలు తెచ్చిపెట్టాలని,

## కథలు వ్రాయడం ఎలా?

* ప్రతి పాఠకుడు కథపైన ఎంతో కొంత మూల్యాన్ని దా కాలాన్ని వెచ్చిస్తున్నాడు. అత ు వెచ్చించిన మూల్యమూ, కాలమూ సా ర్థకం కావడానికి ప్రయత్నించడం కథకుడి కనీసపు ధర్మం.

కథకు ముడి సరుక జీవితం. ప్రతి మానవుడి శరీరంలోనూ ఒ ఎముకల గూడు ఉన్నట్టే, ప్రతి మానవు జీవితంలోనూ కథావస్తువు ఉపలభ్యం కాక పోదన్న రహస్యం కథకుడు మొట్టమొదట తె లుసుకోదగినది.

జీవితం బంగార లాంటి దైతే అందులో కావలసినంత మ త్రమే తీసుకుని రమణీయంగా తయారు చే సుకునే ఆభరణం లాంటిదికథ. నగకు ందిక ఎలాగైతే అవసరమో కథకు క్లుప్తత అలా అవసరం.

రచనలో మాటల్ని వృథా చేయడం దేశద్రోహం కన్నా హీన మైన పాపమట! పెద్దలు చెప్పనే చెప్పారు

గదిలో గోడకు ఒక రివాల్వరు వ్రేలాడుతోంది అంటూ థలో ఒక వాక్యం కనిపిస్తే, కథ ఆఖరయ్యే లోగా అది ప్రేలి తీరాలని చెబుతాడు ఓ విమర్శకుడు.

జీవితంలో సాధార ణంగా సగం కథ మాత్రమే దొరుకుతుం . లేదా లేశ మాత్రమైన కథావస్తువు మాత్రమే దొరుకుతుంది. మిగిలిన కథాభాగాన్ని ఊహించి, కల్పించి కథా శరీరాన్ని సమగ్రం చేసుకోవడం కథకుడి బాధ్యత. నగను తయారు చేయడంలో వెలిగార మెలాగైతే అవసరమో, కథలో వాస్తవానికి తోడుగా కల్పన అంతే అవసరం. న్యూస్ రిపోర్టరును ఫోటోగ్రాఫర్‌తో పోల్చినట్టయితే కథకుణ్ణి చిత్రకారుడితో ఉపమించవచ్చు

ఇతి వృత్తాన్ని ఎన్నుకున్న తర్వాత ఆద్యంతాలకు సమన్వయం కుదుర్చుకుని మనసులో కథా స్వరూపాన్ని నిర్ధరించుకోవాలి.

చదివి ముగించిన పాఠకునిపై ఏ ప్రభావాన్నీ నెరపని కథ తన ప్రయోజనాన్ని తాను సాధించుకోలేక పోయిందన్నమాట. పాఠకుణ్ణి విస్మయ చకితుణ్ణిగా జేసే అంశం ముగింపులో నెలకొని వుండడం, సాధారణంగా మంచి కథల లక్షణం. కథను సుఖాంతం చేయాలా, దుఃఖాంతం చేయాలా అనేది ముఖ్యమైన ప్రశ్నకాదు. ఏ విధంగా పూర్తిచేస్తే కథా ప్రయోజనానికి బలం చేకూరుతుందో ఆ విధంగా ముగించడమే సబబు.



-మధురాంతకం రాజారాం.

శార్వరి సంకలనం నుంచి

> సాంఘిక రుగ్మతలపై – ఎన్నో ఏళ్ళ తర్వాత కలం ఝళిపించి – ఎం.ఆర్.ప్రసాద్ సంధించిన ఆగ్నేయాస్త్రం ఈ 'ఫార్వర్డ్ మార్చ్'

పిల్లలకి తలదువ్వి చొక్కాలాగు తొడగి బడికి పంపాలని, పొద్దుటే మన పళ్ళతోమి కాఫీ అందించాలని అనలేదు!" మామూలుగా కిలకిలా నవ్వే సుమలత 'డౌన్ టు అర్తు' సమాధానం దొరకనందుకు పకపకా నవ్వింది. ఆమె కళ్ళలో అపహాస్యపు జ్వాలలు, పెదవి విరుపులో తిరస్కార వీచికలు తోచాయి అతనికి. తను ప్రత్యర్థి చేయక ముందే ఆమె విసరిన వ్యంగ్యోక్తి సూటిగా అతని హృదయాన్ని తాకింది.!

అలా వ్యంగ్యోక్తుల సుమలత శరబాణాలకి గురిఅయినప్పుడెల్లా, ధరణి గుర్తుకు వస్తుంది రమణమూర్తికి. ఆమె నిర్మల నిర్నిమేష నయనాల చూపులు, నిరా డంబరపు చేతలు మనసులో తోచి పదే పదే కలవర పరుస్తాయి అతన్ని. ధరణి, రమణమూర్తికి వేలు విడిచినా వెన్నంటివున్న మేనమామ కూతురు. మేనమామ సిఫారసు వలనే రమణమూర్తికి ఉద్యోగం రావటం అతన్ని అదోరకపు న్యూనతా భావానికి గురిచేసింది. పైగా మేనమామ చూపు, ఆకారం, దర్జా, ఉద్యోగపు హొందా ఎందుకో నచ్చవు రమణమూర్తికి. ఆయన నుండి దూరంగా తప్పుకుని తిరిగే ప్రయత్నాలు, అతన్ని ధరణికి సైతం దూరం చేయ సాగాయి.

అప్పుడెప్పుడో ధరణి అంది "నువ్వు ఊహల ఉయ్యాల్లో ఊగిసలాడుతున్నావు బావా! ఆయాసిక్కులనుకుని మరీచికలని వెంబడిస్తున్నావు. ప్రేమ పరీక్షాఫలితాల ప్రకటనతో, నీ ఊహాచలాలు, ఆకాశపథం నుంచి ధరణి వ్రాలిన రోజు – ఈ ధరణిని చేరటానికి వెనుదీయకు. నేను నీ కోసం వేచి వుంటాను" అని.

ఊహల ఉచ్చులతో అతని మనసు మూగవోయింది. మందహాసద్యుతి మాయమైంది. మధురోహలు మాడిపోయాయి. వయసు ముదురుతున్న ఉదయపు భానుడి ఊడిగపు వేడగాల్పు, చెమటలని చెరుగు తోంటే ఠక్కున లేచి నుంచున్నాడు రమణమూర్తి.

"పద లతా! విన్ను మహిళా మండలిలో దిగబెడతాను" అన్నాడు.

మరు నిముషంలో అంబారీ ఏనుగు నెక్కి, అంబర పథాన వాహ్యాళి వెడలు సురకన్యలా సుమలత తెల్లటి వెస్పాను అధిరోహించగా, మావటి వాడిలా, ముత్యాల బాట నుండి అది గతి తప్పి చేరిన గాంధీ మార్గం వేపు బండి నడిపాడు రమణమూర్తి!


* *

గాంధీ మార్గంలో గందరగోళం రేగింది! గతి తప్పి మతి చెడిన గడబిడలతో గమకాలాడింది. తెల్లగా మెరిసిపోతూ, రక్తాక్షరాలని నొసట దిద్దుకున్న మొబైల్ కోర్టు వ్యాను, మోటుగా సగం రోడ్డుని మింగుతు నుంచొని వుంది. వె[illegible]బిలిటీ లేని మొబైల్ వ్యానులో మహామాంత్రికుడిలా కనకంబు రుద్రాక్షల లెక్కపెడుతు, ఎరుపు కళ్ళతో స్ట్రీట్ లోకి చూస్తూ మేస్ట్రీటు కూర్చుని వున్నాడు. కుండలి ఉప్పు పాతర వేసిన ఉప్పు సత్యాగ్రహపు గాంధీని ఉడికిస్తున్నట్లు, వ్యాను కిరువెపులా, రోషావేశాలతో, రొమ్ములు విరచి ట్రాఫిక్ కానిస్టేబుల్స్ యిద్దరు రోమన్ సోల్జర్స్ లా నుంచొని వున్నారు. వ్యాను ప్రక్క, యమపాశాల మీద వాకీటాకీల ఏరియల్లు ఎగలాచి, యమకింకరు లిద్దరు మూతులని మూతిమీసాలని ఆడిస్తున్నారు.

వ్యాను వెనక, రొచ్చుగుంటలోని రొయ్యల్లా, రొక్కపు మూటలతో మోటర్ సైకిళ్ళ రాయుళ్ళు, మోపెడ్ వాలాలు/బలిపశువుల్లా బారులు తీరి వున్నారు. శిరస్త్రాణాల తగిలించని శిరోభార ధారులు, స్పీడ్ బ్రేకర్ల తన్నేసి విహంగాల్లా దూసుకు పోయిన హడావిడి రాయుళ్ళు, టాక్సీటోకన్ల తగలేసి, సీ బుక్కుల మరచిన మతిమంతులు, వన్ వే ట్రాఫిక్ ల వంది మాగధులు, వరుసగా వంతుల నెదురు చూస్తున్నారు. ఇంతటి అఘాయిత్యాల నొదిలేసి, నగర శివార్లలోని దోపిడీల గురించి ఆలోచించడం ఎంతటి హాస్యాస్పదమో తెలిసి వచ్చేలా, వాహన హోమపు మారణ మంత్రోచ్ఛరణలు సల్పసాగాడు మేస్ట్రీటు. మహత్తరమైన ఆ మంత్రోచ్ఛరణల బీజాక్షరాలలో పదుల పాతికల అక్షింతలు పచ్చగా రాలిపడు తున్నాయి. నూటపదకొండ్ల మూడు నామాల నుంచి, నూట పదహార్ల పరిఢవిల్లుతూ, వెయ్యిన్నూట పదహార్ల వేపు వేగంగా పరుగులిడు తున్నాయి.

తల తిరిగి పోతున్నా, తోక పెరిగి పోతున్నా, రోడ్డున పడిన ఆ న్యాయదేవత క్యూలో, తలపట్టుకుని తలాతోకల మధ్య తల్లడిల్లి పోతున్నాడు కవికుమార్! అతని హీరోహొండా, విల్లన్ పాలబడి, బురద గుంట ప్రక్కనున్న చెత్తకుండీకి చేరువగా పెట్టబడి వుంది. కవికుమార్ కి బురదన్నా బురదవున్న రోడ్డన్నా, పోలీసుల బెడదన్నా వొళ్ళుమంట.ఆ వొళ్ళుమంట, కడుపు మంటై కళ్ళ మండించి తలతిరిగేలా చెయ్యటంతో, తలనున్న హెల్మెట్ ని, రియర్ వ్యూమిర్రర్ కి తగిలించి, బండి నడిపిన ఫలితమిది! శాపగ్రస్తపు కర్ణచాపంలా, కానిస్టేబిల్ ని కాంచగానే ఆక్సిలేటర్ అందుకోనని కుడిచేతి కసితీరా తిట్టుకుంటుండగా, అతని కుడి పిడికిలి బిగుసుకుంది! మొట్టమొదటగా, రైల్వే రిజర్వేషన్ల క్యూలో రెండుపూటలు రెవరెంసులో నుంచున్నాక అతని పిడికిలి బిగుసుకుంది. బిగిసిన ఆ ఇరవై రెండేళ్ళ ఇనప పిడికిలిలోనే ట్రావెల్ ఏజెన్సీ తలుపు తట్టి, బల్లగుద్దాడు. క్షణంలో టికెట్ అందించి "మీ అసలు పేరు మర్చిపోండి. మీరిపుడు కవికుమార్. మీ వయసు ఏభై రెండు" అన్న హస్తం, ముప్పై ఏళ్ళ వయసు జోడించి, ముద్రారాక్షసపు బిరుదు తగిలించి ఇనప పెట్టాల పెట్టెలో త్రోసింది. ఆ నాటినుంచి కవికుమారబిరుదాంకితుడై, ఆ బిరుదుతోనే పట్టుబడి, ఆ పిడికిలితోనే రైల్వే వారి ఫైను కట్టి, వొళ్ళ మండి కలం కంపు తుపాకీని రోడ్లోని రొచ్చుగుంటలో పేల్చాడు కవికుమార్! ప్రియదూతిక కప్పురపు వీడెము, సాకీ మధువును అందుకోలేక రోడ్డున బడ్డాడు కాబట్టి, మదనముల మార్గాన మందార మకరంద మాధుర్యమును గ్రోలలేక, వాణి రాణి జేసి వాలారు. కొనగోట చోనాటుల మీటలేక, ఆకలి తీర్చక ఆబ నెక్కున చేసే ఆ కలి కవితలు వ్రాశాడు. హారన్ల మ్రోతల, ఆక్సిడెంట్ల రుధిర ధారల కుళ్ళు సమాజాన్ని మరింత కుళ్ళ బొడిచి విప్లవశంఖం పూరించాడు. విభావరియై, ఉదయరాగాన నిశాగీతాల నాలపించాడు. కార్తికుడై, కాటుక వెన్నెల తీగల మాలికలుగా నల్లాడు.

అతని కవిత్వం రోడ్లో వెల్లి విరిసింది. రోడ్లో అతనికి, గుడిసె ప్రక్కని వీధికుక్క, బంగళాలోని బొచ్చుకుక్క కలిసి తరుమగా, గోతిలో పడ్డ గోదారి వారుమటుకే కనిపించారు. కార్లోని కాలు



కదపకనే, టికెట్లు అందుక్ ఎడుతుండగా, క్యూల దొమ్మి దోపిడులు
జరిగి అవి అందింపబడుతు డగా, సినిమా టికెట్ దొరక్క వీధిన పడ్డ
వెధవాయలు అగుపించా . కొందరి డొనేషన్ల, మరి కొందరి
రిజర్వేషన్ల తాకిడికి తాళ క, కళాశాలల కాంపౌండ్ లోంచి వీధిలో
త్రోయబడ్డ వాణి రాణించ వాజమ్మలు కనబడ్డారు. పన్నులెగరుసె
కొందరి, పన్నుల మినహా ంపుల మరికొందరి మాటున మండిపోయే
ఊడిగాల శల్యావశిష్టులు సాక్షాత్కరించారు. రోడ్లని
ప్రమాదాలన్నింటికీ ఆఫ మేఘాల ఇంపా లాల, ఇంద్ర కుబేర
రథాలు, ఇరుసు విడవః వడిగా వెడలని చోదిత చక్రరథాలు
కారణమనిపించాయి. ఈ అరాచకపు ఆక్రందనలు, స్వాతంత్ర్య
పోరటుల నందుకోబోయి అతని హస్తాబ్జములను మాడ్చి వేశాయి.
మనసులోని ధావళ్యపు వళపతాకాల ఉరికంబాల నెగరవేశాయి.
అందుకే అతను తీవ్రంగ ఆలోచించాడు - తీక్షణంగా వ్రాశాడు.
తిరగబడమాన్నాడు - తి ప్రపాయ్యమన్నాడు!

అటన్నే తిట్టి పోశారు తల్లితండ్రులు. చదువు చంక నాకించిన
చవటవన్నారు. తరగతి నె గొట్టిన తరగతుల గోడవులు, కవికుమార
వసిఢ బ్రతుకుని, కవిత్వ రాళ నీడల పండించు న్నారు. స్వరాన్ని
చీల్చి, స్వరపేటికను రా , సాగించిన మధ్యమ పదాలతో విప్లవం
విరియదన్నారు తోటివ ు. పదపుష్టి, అర్థనష్టి వికారమద్యము

కొమ్ము విషకవివరేణ్యు డన్నారు విమర్శకులు.

అయినా తన వ్రాతల వాతలని ఆపలేదు కవికుమార్! అబ్ధిలో ముత్యాల్లా, ఆకసంలో నక్షత్రాల్లా మార్గమధ్యములు అతని మనసున తలపులై మెరిశారు. ఆ పథవిహీనులపై ప్రేమ అతనిచే, భావనల ప్రాంగణాన వాంతి మెతుకుల నేరిస్తోంటే, అంత్యప్రాసల కదనలయ విన్యాసాల సల్పి, లాక్షణిక రీతుల విసర్జించి, భావకవితాకన్నెకను రచ్చకీడ్చి, పసందైన పాంచజన్యాన్ని పూరించాడు:

అవుతే, అంతటి శంఖరావం, యింతటి పాంచజన్యం, మొబైల్ వాన్ ముందు మూగబోగా,అందులో మూర్తీభవించిన పెట్టిపోతల న్యాయదేవత పెట్టబోయే కనకంబు శఠగోపానికి తలనెరజేస్తూ, మళ్లీ పిడికిలి బిగించి ముందుకు సాగాడు కవికుమార్!

బిగించిన ఆ పిడికిలి ముందు -

ఆ జంక్షన్‌లో పట్టుబడి ఫైను కట్టి మళ్లీ ఈ జంక్షన్‌లో దొరికిపోయిన వారు, రిపేరీ స్కూటర్ల క్రోసుకు వెడుతు నెత్తిన టోపీ లేక టోపీపడిన వారు, వీధులన్నీ నోపార్కింగ్ మయమై తే ప్రక్క ఊరి కెళ్లి పార్కు చెయ్యక, ఫుట్‌పాత్‌లపై పార్కు చేసిన వాళ్లు, బుక్ చేయాల్సిన కేసులు తక్కువై బుక్ అయిన వారు, పంయలు తీరుతూ, అతనికి పంతిచ్చారు.

"ఎంత " అన్నాడు కవికుమార్.

"నీ పేరు?"

"ఎంత కట్టాలి?" అనడిగాడు.

"హెల్మెట్ లేకుండా ఎక్కడికి వెడుతున్నావు?"

"రోడ్ టాక్సు కట్టటానికి"

"ఇంత వరకూ రోడ్ టాక్సు కట్ట లేదన్నమాట!"

"ఈ సంవత్సరపు టాక్సు గురించి చెప్పాను"

"కట్టావా?"

"లేదు"

"ఎందుకని?"

"ముందు ఇన్సూరెన్సు పే చెయ్య మన్నారు. అటు తరువాత గతసంవత్సరపు టాక్సు టోకన్ చూపెట్టమన్నారు"

"చూపెట్టావా?"

"లేదు"

"ఎందుచేత?"

"నేను నెలక్రితమే మోటార్ సైకిల్ కొన్నాను. నా దగ్గర టాక్సు టోకన్ లేదు"

"కొన్నపుడు రోడ్ టాక్సు కట్టి వుండాలే!"

"కట్టాను. వాళ్లపుడు టోకన్ యివ్వ లేదు. ఆర్.సి.బుక్కులో ముద్రలేశారు".

"ఆ ముద్ర చూపెట్టలేక పోయావా?"

"ముద్రలక్కర్లేదన్నారు. టోకన్లే కావాలన్నారు. కాదంటే ముద్రింపబడ్డ కాగితాలైనా ఫరవాలేదన్నారు."

"ఎగ్జాజరేట చేసి ఎమోషన్ల ఎగనామాలు పెట్టాలను కుంటున్నావా?" .


"లేదు. ఎగనామాలు ఎక్సైట్‌లోనే చెప్పాను. ఎన్ని మీరు చెప్పండి"

"ఏమిటి?"

"ఫైను"

"ఇంతకీ రోడ్‌టాక్సు కట్ట దలుచు·కున్నావా?"

"వాళ్లు కట్టించుకో దలుచుకుంటే కడతాను"




మేజిస్ట్రేట్ మండిపడ్డాడు. "హెల్మెట్‌ని రియర్ వ్యూ మిర్రర్‌కి తగిలించి డ్రైవ్ చేశావెందుకు?'

కవికుమార్‌కి అప్పుడు కః క్యం చెప్పాలని పించింది. కలంకత్తి, కాగితం ముక్క లేకపోవటం చే , ఆశువులు అలవడకపోవటం వల్ల, వచనమే వల్లించాడు-శిరస్త్రాణం ని శవాకార శకటమెకటి తనకందులో కనబడిందని, పోలీసుల పాల అది పడుతుందేమోనని జాలేసి, రియర్ వ్యూ మిరర్‌కి కుచ్చు పి తొడిగాడని !

మరింత మండి పడ్డాడు మే స్ట్రేట్. "నీకే కాక, నీ రియర్ వ్యూ మిర్రర్‌లో వస్తున్న వాటికి కు డా హెల్మెట్ లేదన్నమాట!"

"ఎంత?"

"రెండు పాతికలు!"

రోడ్ టాక్స్ కట్టటానికి వుంచుకున్న డబ్బులోంచి, రెండు తప్పుల రెండు పాతికలు చె ంచి, రాని రసీదును లెక్కజేయక, చక్రవాహనాన్ని చేరుకున్నాడు ి కుమార్. కానిస్టేబుల్‌ని చూడగానే, కసితీరా ఏక్సిలరేషన్ పెంచి దా కోకపోతే, దావా పెట్టాల్సి వస్తుందన్న నగ్నసత్యం అతనికి తెలిసివస్తు డగా, హీరాయిక్‌గా గాంధీ మార్గంలో గమనమై పోయింది హీరో హాండా!

* * *

అందమైన అడపిల్ల కనుబొ మలా అతి వయ్యారంగా ధనుర్వంపు ధరించింది అక్కడ ఆ మార్గం. వంపుపై నుదుటి సింధూరాలను ఎకసక్కెం చేస్తున్నట్లు ఎర్రతనాన్నీనుతోంది పోలీస్ స్టేషన్. ఎదురుగా ఖరీదైన పరిమళాలని వెలల వెదజల్లుతున్న పెట్రోల్ బంక్, లీటర్ పెట్రోలుకి ఓటరు పర్సుల మండించి జీవన ప్రమాణాల పెంపు సూచిస్తోంది. కోట్ల ఖర్చుతో కొల్లలుగా త్రవ్విన కిలోమీటర్ల గోతుల్లో, కొన్నింటిలోనే ఉద్భవించి, ఏ ఒక్కంటిలోనో టెక్నీషియన్ల ధర్మాన దక్కి పెట్రోల్ని పానం జేసినా, కదలని స్కూటర్‌ని తాపులపాలు చేస్తూ చెమటల తడుస్తున్నాడు రమణమూర్తి. అలవోకగా, చెదరిన ముంగురులను అల్లన సర్దుకుంటూ, విలాసంగా చేతి సంచీని వూపుతూ, అతన్ని అవలోకిస్తూ, అనిమిష నేత్రలా నుంచోని వుంది సుమలత.

పోలీస్ స్టేషన్ ఎర్రతనంతో కలిసి పోయే గారపళ్లు బయటపెట్టి, కళ్లు మిటకరించి, కడురమ్యంగా తిలకిస్తున్నాడా దృశ్యాన్ని కానిస్టేబిల్ కనకసభాపతి! చేతిలోని లాఠీని నింజా వీరుడిలా నేర్పుగా త్రిప్పుతూ, నిఖిల భూత ప్రేతాలకి బూతుపంచాగాల పూతల పులుముతు, ఖారాకిళ్లీ ఉమ్ముల నూస్తున్నాడు ప్రక్కనున్న ఖాజాకుతుబుద్దీన్! దొరగారు దోపిడీకి వెళ్లిన ప్రశాంత సమయాన, పకడ్బందీగా వారిద్దరు అక్కడ నుంచోని పథికులను పర్యావలోకనం చేస్తుంటారు.

ఖాజాకుతుబుద్దీన్ ఖాండ్రించి ఊసిన ఉమ్మి, మెట్లపై ముద్దు ముద్రలను వేయగా, చటుక్కున యిటు తిరిగి, "చవట సన్నాసీ! వీధుల మొహాన నూయక పోలీస్ స్టేషన్ పొగరుపై పోట్లు పెడతావా?" అని అరిచాడు. కనకసభాపతి.

దోపిడీకి వెళ్లిన దొరగారు పెట్టిన పథపంపకాల ప్రకారం, కనకసభాపతి స్టేషన్‌కి తూర్పు మండలాధిపతి. ఖజాకుతుబుద్దీన్ పశ్చిమ మండలాధిపతి. వీళ్ళిద్దరూ, దొరగారితో కలిసి దక్షిణ మండలాధిపతులే! మండలాధిపతులమధ్య మర్యాద కడు అవసరమన్నట్లు, కనుబొమలు చిట్లించి, "రూల్సా?" అని కరకు కంఠంతో కరిచాడు ఖాజాకుతుబుద్దీన్.

"రూల్సు మాట ఎత్తి రోషపడి పోకు. రుచి మరిగి, రుచికరమైన రూల్సు వేసిన రూలర్లను దూషించకు. చాలని జీతాలకు, చేరెడు మామూళ్ల చేర్చే రూల్సు ఎన్ని వుంటే అంత మంచిది. హెల్మెట్ల, లైసెన్సుల రూళ్లు, రోడ్ టాక్స్‌ల, స్పీడ్‌లిమిట్ల రూళ్లు - వన్‌వే రోడ్ల, హెడ్‌లైట్ల, టెయిల్ లైట్ల రూల్సన్నీ రూకముక్కలు కావూ? పదిహేనేళ్ల వయసుమళ్ళిన బండ్లకు పరుగెత్తే పసయింకా వుందని సర్టిఫికేట్ సంపాదించాలన్న రూల్ పచ్చనోటు ముక్క కాదూ? ఆర్.టి.వో.ల, ఎక్సైజ్‌ల, రిజిస్ట్రేషన్ల రూల్సంతా సంపాదన రస్తాలు కావూ? నన్నడిగితే రోడ్డున పడిన ప్రతి తలకి హెల్మెట్ తగిలించాలని, తొడిగిన ప్రతి చెప్పుకి సర్టిఫికెట్ సంపాదించాలన్న రూల్సు రావాలంటాను. బడ్జెట్ పెరిగి నపుడల్లా, రూల్సు పెంచాలంటాను. కాదు కూడదని, ఫండమెంటల్ రైట్స్ గురించి మాట్లాడే ప్రతివెధవని చెప్పుచ్చుక కొట్టాలంటాను...."

కనక సభాపతి చల్లని చట్టాల శాసనాధ్యక్షుడైన ఆ శుభసమయాన, చోక్ లాగి, చాకచక్యంగా రమణమూర్తి స్కూటర్ స్టార్టు చేస్తున్న సుముహూర్తాన, రోడ్డు కనుగొలుకు చివర్లో తూర్పు మండలం వేపు, దక్షిణమధ్య మండలపు రైల్వే గేటు తెరుచుకుంది. అది మూసుకొని అరగంట పెట్టిన ఆరడిలో, రోడ్డు ప్రక్కనున్న ఫలానా పార్టీ వారి లౌడ్ స్పీకర్‌ల్లోంచి, ఫలానా ప్రియతమ నాయకుడి స్వోత్కర్ష చెవి దిబ్బళ్లు వేయగా, విసిగిపోయి, విప్లవ భావాలతో హీరోహొండాతో దూసుకు వచ్చాడు కవికుమార్!

విప్లవ భావాలకంటే, విధినిర్వహణల పట్టుదల పదునైనదని తెలిసి

కథలు వ్రా యడం ఎలా?

* సాధారణంగా ఒకే ఒ సంఘటనను గానీ, అంతకంటె ఎక్కువ సంఘటనలతో ఒకే ప్రయోజనాన్ని, ఒకే ఆదర్శాన్ని దృష్టిలో పెట్టు కొని చిత్రించడాన్ని 'చిన్నకథ' అనిగానీ, 'కథానిక' అనిగానీ అంటారు.

కొత్తగా కథలు వ్రాసే ప్పుడు కొన్ని మంచి కథలు తీసికొని, చూచి వ్రాయ ంగానీ, త్రిప్పి వ్రాయడంగానీ చేయడం మంచిది. ఈ ప ద్ధతి ఎబ్బెట్టుగా కనబడవచ్చుగానీ – విశ్వ విఖ్యాతి గాంచిన రష్య న్ కథారచయిత ఆంటన్ చెకోవ్, అల్లాగే టాల్‌స్టాయ్ కథల కొన్నింటిని త్రిప్పి వ్రాశాడని సోమర్ సెట్ మామ్ 'చిన్న కథ' అన్న వ్యాసంలో తెలియ జేశాడు.

– తాళ్లూరి నాగేశ్వరరావు.

శార్వరి సంకలనం నుంచి

వచ్చేలా, పశ్చిమ మం లం వేపునుండి, భగీరథరావు నెలాగైనా పట్టుకొని గంగ బిల్లు కట్టా న్న భగీరథ ప్రయత్నంలో, అంబాసిడర్ ని పరుగెత్తించి, ఆ అందా ఆడపిల్ల కనుబొమలోకి కదలివచ్చాడు వర్క్స్ మేనేజర్ వి నాథ రావు!

ఒక వేపు ఎగసిపడు ప్లవం!

మరో వేపు పంతాల ట్టుదల!

ఒక వేపు కలంకత్తి పట్ట విప్లవాల విరజిమ్ము కవితల కవికుమార్!

మరోవేపు భగీరథ ప్రయత్నాల కార్మిక కర్మల రథసారథి విశ్వనాథరావ్!

రుధిర ధారలు చిమ్మ దు. రుద్రవీణలు మ్రోగలేదు. విప్లవం విరియలేదు. కార్మిక వీర హస్తాలుల వెడలి కదన రంగాన కొరత పడలేదు

ఆక్సిడెంట్ జరగలేద!

త్రుటిలో తప్పింది.

జరగబోయి జంకి ఆ ంది.

రెండు బ్రేకులు ఒక్క టిగా కీచు శబ్దాల కర్క శ కూజితాల వాలపించాయి. కంగారు ప అంబాసిడర్ ఆగింది. స్కిడ్ అయిన మోటార్ సైకిలు, మోకరిల్లి మహాకవిని ధూళిదూసరాల దోగించింది!

పెట్రోలు బంక్ లోం పెరిగిపోతున్న ధరల్లా దూసుకువచ్చాడు రమణమూర్తి! క్రిందబడ్డ కవికుమార్ ని లేపి, కీళ్లు విరగలేదని నిర్ధారించి, వెన్నుతట్టి, మ్ముదులిపి, చెమటల తడుస్తున్న విశ్వనాథరావుకు చేతిరుమా లు నందించాడు.

"ఖాజా, ఈ కేసు నాది" అంటూ పిల్ల కాలువ పెద్ద పెట్టున దాటి, రోడ్లోకి లంఘించాడు కనక సభాపతి!

ఎదురోడ్డి, ఎదవిరచి అ ప్డగా నుంచున్నాడు రమణమూర్తి.

"కేసు లేదు" అన్నాడు

"ఎందుకు లేదు" అని హుంకరించాడు కనకసభాపతి.

"ఏమీ జరగలేదు కాబట్ట"

"ఏం జరగలేదని నీ కె తెలుసు?"

"కనబడుతోంది కాబట్ట"

"మా డిపార్టుమెంటుకి ళ్లు లేవనా నీ ఉద్దేశ్యం?"

"మీకు తెలిశాక నన్నడ టం దేనికి?"

"మర్యాదగా మాట్లాడు"

"మర్యాదగానే చెబుతున్నను. ఇక్కడేమీ జరగలేదు. అందుకని కేసు లేదు"

"ఏం జరిగిందో, జరగలే నీ లాంటి దారిన పోయే దానయ్యలు చెప్పగలిగితే మేమంతా క్షవ కళ్యాణాలు చేసుకోవాల్సిందే!"

"దారి తప్పిన దానయ్య కి అదే నయం!"


మాటా మాటా పెరిగిం .

పంతం పెరిగి కృతికలిసి ది.

కృతిమించి రోడ్లో రాగా పడింది!

వీనుల విందుకై వెడలి ప్పిన వీధి దండుకు అంజలి ఘటించి, అంబాసిడర్ ని అటుగా త ప్పించి, చెంత చేరిన కవికుమార్ ని కౌగలించుకొని క్షమింపమన్నా డు విశ్వనాథ రావు. గుంపు మధ్యలో కానిస్టేబుల్ తోకాఫీ రాగాన య్య మాడుతున్న నలినదళనయనాబి రామరూపాన్ని చూస్తూ, "మీ వల్ల గుణదోష మేమి – నా వల్లనే కాని" అన్నాడు కవికుమార్. క్షమా ణ అయ్యాక మన్నింపులకి వచ్చారు. మాటల్లో పడ్డారు.

పెట్రోల్ బంక్ లోని స మలత సుతారంగా తలపట్టుకుంది.



భరతవాక్యం పలకని వీధి భాగవతం, భారమైన తలనెప్పికి గురిజేసి సూది పొడుపుల తలపులను రేపింది. తండ్రి పవర్ లో లేని ఒకప్పుడు ప్రత్యక్షమైన భక్షకభటులు మళ్లీ ఆమె భావతూణీరంలో బరువుగా నిలిచారు. ఇంటిని, ఇంట్లోని వస్తువులని చెల్లాచెదురు చేసి, భీకర స్వరాలతో, భీషణ ప్రతిజ్ఞలతో బధిరాంధుల్లా వారు ప్రవర్తించిన తీరు గుర్తు కొచ్చింది ఆమెకు. వాళ్ళు పన్నిన ఉచ్చు లోంచి, ఊడి పడటానికి నెలల తరబడి కూజాలో పడ్డ ఎలుకలా తన తండ్రి కొట్టు మిట్టాడటం కళ్లకు కట్టినట్లు కనుపించింది.

హఠాత్తుగా ఆమెకు, రమణమూర్తిపై చిరాకు పుట్టుక వచ్చింది. దారినపోయే తద్దినాన్ని అతను తలకు పులుముకుంటున్న తీరు వెగటు కలిగించింది. యుక్తాయుక్తాలు మరచి, అతను విసిరిన రాయి తన మొహాన కూడ కల్మషాన్ని చిందిస్తుందేమోనన్న అనుమానం ఆమెలో ఉధృతం కాజొచ్చింది. రమీజాబీలు, మాయాత్యాగీలు గుర్తుకు వస్తూంటే ఆమె గజగజా వణికి పోయింది.

సుమలత సుతారంగా వణికి పోతున్న సమయాన, మన్నింపుల పన్నీట మునిగి తేలిన కవికుమార్ లో సన్నని వణుకు ప్రారంభమై

రెండు పిడికిళ్లు బిగుసుకు పోయాయి. మేతల మేస్త్రీటులు, ముడుపుల మాడ్పులు, కిరీటాల ఖరులు అతన్ని శిలువలేయబోగా, శుభమస్తు అంటూ శుభాల నీడల శకట మెక్కి శరవేగంతో మండలాల గమనింపక మాయమయ్యాడు.

ముడుపులకి జడిసి కవికుమారుడు ఉడాయించి మార్గపథాన్ని చూపిన సమయాన, ముద్దరాలు అరవింద ముగ్ధ మనోహరంగా పల్కిన, మహిత బోధనలు కర్ణం దూసి కథాకలి సల్పాయి విశ్వనాథరావులో. "ఇమ్యూస్, కాంప్లికేట్ చెయ్యకండి" అంటూ ఆమె అరమోడ్పు కనులకాంచి, కాంచిన బెదిరింపు, అదిలింపగా, "అలాగే అరవిందా!" అంటూ ఆక్సిలరేటర్ నొక్కి క్షణంలో కాంప్లికేషన్ లోంచి కనుమరుగయ్యాడు విశ్వనాథరావు.

జనులు ఒక్కసారిగా జేజేలు పలికారు!

కాలర్ సర్దుకుంటూ, కమాండర్ చీఫ్‌లా ఇవతలికి నడిచాడు రమణమూర్తి. విజయ గర్వంతో విశాల హృదయాన్ని మరింత పొంగించి, వీర తిలకాన్ని అందుకోటానికి పెట్రోగి పోయే ధరల పెట్రోలు బంక్‌లోకి నడిచాడు.

## FORM IV
(See Rule-8)

| | |
|---|---|
| Place of Publication | : Hyderabad |
| Periodicity of Publication | : Monthly |
| Printers Name | : Bhogadi Venkata Rayudu |
| Whether citizen of India | : Yes |
| Address | : P.B. No. 1824, Chikkadapally, Hyderabad - 20. |
| Publisher's Name | : Bhogadi Venkata Rayudu |
| Whether citizen of India | : Yes |
| Address | : P.B.No. 1824 Chikkadapally, Hyderabad - 20. |
| Editor's Name | : Bhogadi Venkata Rayudu |
| Whether citizen of India | : Yes |
| Address | : P.B.No. 1824 Chikkadapally, Hyderabad - 20. |
| Names and address of individuals who own the News Papers and partners or share holders holding more than one percent of the total capital | : Bhogadi Venkata Rayudu |

I, Bhogadi Venkata Rayudu hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Dated : 1st March 1990

Sd/-
Bhogadi Venkata Rayudu

Signature of Publisher

సుమలత అతనికి కనబడలేదు!

"అమ్మగారు ఆటో ఎక్కి వెళ్లిపోయారు" అన్నాడు అక్కడి కుర్రవాడొకడు.

నిస్తేజంగా నిలుచుండి పోయాడు రమణమూర్తి. అతను అందుకోటానికి వచ్చిన వీరతిలకం ఎర్రనీళ్లయి విదను తడిపింది. అతని అధ్యక్షత నున్న భావనా సైన్యం కకావికలై రోడ్ల గోతుల పాలయింది. మత్తు కోరికల మత్తగజాలు పెట్రోలు మంటల జొచ్చాయి. తలపుల తురగాలు బురద బాటల నొరిగాయి. గుండియ ఆనకట్టకు గండిపడి మంచినీళ్ళు మట్టిన గలిశాయి. గుడిలోని రాకుమారి ముటు మాయమైంది.

నిర్లిప్తంగా స్కూటర్ స్టార్టు చేసి రోడ్డెక్కి వస్తూంటే, పగబట్టినట్లు పాకెట్ డైరీలో నెంబర్ నోట్ చేసుకుంటున్న కనకసభాపతి కనిపించాడు. విసురుగా రోడ్డు ప్రక్కన స్కూటర్ ఆపి, విసవిసా పోలీస్ స్టేషన్ కేసి నడిచాడు రమణమూర్తి. కారా కిల్లీ నములుతున్న ఖాజాకుతుబుద్దీన్ దొరగారు లేడు పొమ్మన్నాడు. ససేమిరా అంటే శాంతి భద్రత దొరగార్ని సందర్శించు కోవచ్చనన్నాడు.

ఆయన్నే కలుసు కున్నాడు రమణమూర్తి. శాంతిభద్రతల దొరగారికి ట్రాఫిక్ వాళ్లు సగం శాంతిని చట్టుబండలు చేస్తున్నారని నమ్మకం. అందుకే ఆయన రమణమూర్తి చెప్పింది చెవులొగ్గి విన్నాడు. కనకసభాపతి చెవిమెలి పెట్టి వెడలిట్టాడు. శాఖగౌరవాన్ని శాఖాహారంలా దిగమ్రింగి మర్యాదను మంటగలుపు తున్నావన్నాడు. ట్రాఫిక్‌ని కంట్రోలు చెయ్యాలి కాని, కంగారు పెట్టి కాసులు గడించరాదన్నాడు. శాఖకి గ్రుడ్డితనాన్ని ఆపాదించి, క్షవర కళ్యాణాల పాలుజేసి కనకంబు కొసర కూడదన్నాడు.

"మీకేం పర్లేదు. మీరు వెళ్లండి" అన్నాడు రమణమూర్తితో.

అభయం పొంది రమణమూర్తి బయట పడగానే, దోపిడీకి వెళ్లిన దొరగారి దొరతనాన్ని దుర్భాషల దూరి, కరాళనృత్యం చెస్తూ, ఖాజాని చేరాడు కనకసభాపతి.

"ఖాజా, కారు నెంబరు, మోటర్ సైకిల్ నెంబర్ నోట్ చేసుకున్నావా?" అనడిగాడు.

కాండ్రించి ఊసి, ఎర్రని పెదాలపై చిరునవ్వు చిల్కి, పాకెట్ నోట్ బుక్ బయటకి తీశాడు పశ్చిమ మండలాధిపతి ఖాజాకుతుబుద్దీన్!

• • •

ముచ్చటైన మూడోరోజు, సొగసైన సెక్రటరీ, చిరుచేత చిరువ్రాతల చిట్టాపట్టి చెంత నిలచి సోగకనుల సొంపుగా వీక్షిస్తూండగా, కార్మగారాన తయారైన రోడ్ మిల్కు టాంకర్, రోడ్ ట్రయల్ పరికింప వచ్చిన అధికారితో తర్జన భర్జనలు తేలుతున్నాడు విశ్వనాథరావు. పాలపంపకాలకి పురమాయించక ముందు. పాలబండిని కడుపిన మార్గాన కఠిన పరీక్షల గురి చేయాలన్నాడు ఆ పరీక్షాధికారి. అందుకై తమపాలబడి తాము పాలుబోయ గోతుల పడిలేస్తున్న సామాన్యుల మార్గాన, గాంధీని పాతేసిన ప్రగతి పథాన పాలబండి పరుగెత్తించక తప్పదన్నాడు. రోడ్డంటూ ఒకటుంటే, పరుగు పరీక్షల కేమిటి, పందెం పోటీల గురిచేయటానికైనా తాను వెరవనని, గోతులే వుండిరోడ్డు లేకపోతే రోడ్ మిల్కు టాంకర్ల బదులు, ఎర్ మిల్కు టాంకర్ల తయారీకి తను సిద్ధమేనని తల పట్టుక చెప్పాడు విశ్వనాథరావు.

అతనలా అప్పుడప్పుడూ తలపట్టు కోవటం సొగసైన కనుల సెక్రటరీకి, డైరీ పాలలా ఎప్పుడూ రుచించదు. పగిలిన పాలని, పాల పంపిణీల వ్యవస్థల పగుళ్లని, పాల పరితులెప్పుడేనా తప్పుపడితే, పాల పరికారాలు తయారు చేసే పనిమంతు డెందుకు తలపట్టుకోవాలో

ఆమెకు అర్థం కాదు.

అప్పుడెప్పుడో ఫ్యాట్ బాగా తగ్గించె య్యటంతో, పాలు పలుచబడి పోతున్నా యంటే బొద్దుగా వున్న బొద్దింక పాలసీసాలో పడి వుందంటే, డెరీలోని "డంప్ టాంక్"లో పాలరుచి పరీక్షించిన కుక్క వొకటి ప్రాణ పరిత్యాగం చేసిందంటే, రోడ్డు ప్రమాదాన పిట్లిన పాలటాంకు, పాల బదులు పన్నీరు చిలకరించిందంటే, అతను తల పట్టు కున్నాడు - ఆ తలనొప్పిలో ఆమెకు పాలు పంచాడు!

మళ్లీ యిపుడతని తలనెప్పి డెరీ పాలలా మురిగి, ముదిరిపోతుందేమోనని, అలోకగా తలత్రిప్పి, వీపున విరగబోసుకున్న నీలికురుల వింజామరవీసి, వయ్యారంగా ఫోను అందించి "మీ ఆవిడ" అంటూ వీణ మీటింది.

ఆశ్చర్యంగా అందుకుని 'హలో' అన్నాడు.

"గంగబిల్లు కట్టక, గంగనకూడ దూకక పోతే - పోస్లే కాంప్లికేషన్ల కొరివి కొని తేలేదని సంతోషపడ్డాను. ఇదా మీరు చేసిన నిర్వాకం" అంది అరవింద.

"ఇపుడేం చేశాను?"

"కంపు కొట్టించారు. కార్మాగారాల అలవాటు. పుడకలతోగాని పోని బుద్ధి"

"అరవిందా!"

"ఆశ్చర్యపోవాల్సింది నేను. మీరు కాదు"

"కంగారు పెట్టకు"

"కంగారు కాదు. కానిస్టేబిలున్నాడు వరండాలో"

"అరవిందా!"

"ఆఫీసులో వున్నంత మాత్రాన 'అరవిందా' అంటూ అరవనక్కర్లేదు. నేనేం మీ సెక్రటరీ పిల్లను కాను - అరుపును పిలుపనుకొని పళ్ళికిలిస్తూ పైనపడటానికి" అంటూ కరుగ్గా మాట్లాడుతున్న అరవింద హఠాత్తుగా, పాటపాడనా అన్నట్లు పలుకుతేనె లొలికిస్తూ "చూడండీ, కానిస్టేబులు కనకసభాపతికి భగీరథరావు బావమరదిట! గంగ బిల్లు పేమెంట్ గండాల పడకుండా చేస్తానన్నాడు. వచ్చేనెల నుండి ఏ నెల బిల్లు ఆ నెల ఏ మాత్రం ఇబ్బంది లేకుండా కట్టించి పెడతానంటున్నాడు" అంది.

"అసలు విషయం ఏమిటి అరవిందా" అనేసరికి, విసుక్కుంటూ భగీరథ విషయాన్ని వదిలేసి, వాడి బావ ఎందుకు వచ్చాడో, విడమర్చి విశదీకరించి వివుల విందు చేసింది అరవింద.

"నో - నో! నే నలాంటి స్టేట్‌మెంట్ యివ్వను." సోగకళ్ల సెక్రటరీ పొలివడేలా అరిచాడు విశ్వనాథరావు.

ఆ సోగచూపులు ఫోను లైను ప్రసరించి, అరవింద వొళ్లు మండింప, అరికాలిమంట కలకంఠాన చేరి, "ఏం? ఈ కాంప్లికేషన్ చాలదనా? ఫ్యాక్టరీకి సెలవు పెట్టి పోలీస్ స్టేషన్‌కి, కోర్టుకీ తిరుగుతూ కూర్చుంటారా? సరే! మీరు స్టేట్‌మెంట్ యివ్వనక్కర్లేదు. మీరు యిచ్చినట్లు నేనే వ్రాసి, మీ సంతకం ఫోర్జరీ చేస్తున్నాను. దిక్కున్న పోలీస్ స్టేషన్‌లో చెప్పుకోండి" అంటూ ఫోను పెట్టేసింది అరవింద.

• • •

కళాసమితి వార్షికోత్సవానికి, కత్తిరింపుల చిత్రకవితలల్లుతున్న కవికుమార్ కలవరపడుతూ, కలంకత్తి ప్రక్కన పెట్టి కార్యదర్శికేసి కడుదీనంగా చూశాడు.

"ఇది హిపోక్రసీ - అర్థం లేని అట్రాసిటీ" అన్నాడు.

"కాదు. లోకజ్ఞత" అన్నాడు కార్యదర్శి.

"అసలలా జరగలేదు"

## పాట తిరిగొచ్చింది.

నందివాడ భీమారావు

జనం గుండెలు చీల్చుకుని
మరుగుతూ పరిగెత్తే
పాటకి
పన్నాలు కొలుస్తావు
శాస్త్రీయంగా
సన్నాయి నొక్కులు వినిపిస్తావు.
సైగల్ కరుణ స్వరం
కదిలిస్తే కలిసి కన్నీరెట్టాం
మాలి'నినువినా'లో మమైక మైనాం
బిస్మిల్లా బిస్మిల్లా అని
మేలుకునే పలవరించిన వాళ్లం
మిత్రమా!
సహస్ర గళాల సహజ నాదం
సరిగమల చట్రంలో బందీ కాదని
నీకరథం కాకపోడంలో అర్థంలేదు.
ఇవాళ విను మళ్లీ
చెవులు విప్పి చైతన్యం తలిచి
ఇది వంద సైగల్ కంఠాల నిషాద విషాదం
వేయి సింహద్వారాల స్టీరియో ఫోనిక్ మేనియా
ఇది జనం సంగీత జ్వరం!

"ఎలా జరిగిందో ఎవడికి కావాలి? జరగాల్సిందేమిటో చూడు. కార్యక్రమాలకి కాలం చాలటం లేదని తంటాలొకవేపు పడుతోంటే, ఈ క్రొత్త తంపు లేమిటి? అందరూ కవిగారు ఏరని అడిగితే పోలీసులతో పోట్లాడుతున్నారు. కోర్టు చుట్టూ తిరుగు తున్నారని చెప్పనా? అసలిదంతా నీ కోసం కాదూ? నీ కవితల సంకలనాన్ని కష్టపడి సంపుటిగా వేస్తే, ఆవిష్కరణ సమయంలో తగాదాల్లో దిగి తపస్సంతా తగలబెడదామనుకుంటున్నావా?"

తపస్సున తగలబడి పోతుందేమోనన్న ఆ తపస్సు "మధ్యాహ్న మంచు కలిక" లనబడు కంచుకలికలు. అవి కవికుమార్ మధ్యముల కాచి వడగట్టి, కూర్చి పేర్చిన కవితల మేలు బంతులు!

"మధ్యాహ్న మంచు కలికలు" అట్టడుగు మధ్యముల అట్టుడికించు మార్తాండ సమస్యల కవితా సంపుటి. అది ఆవిష్కరింప బడువేళ, అలజడుల జడివాన బడ కూడ దన్నాడు కార్యదర్శి. పూలమాలల

పురస్కారాలందుకొను వేళ దుష్టపోలీసుల దిష్టి కళ్ల, మేజిస్ట్రేటుల గుడ్డి కళ్ల బడకూడ దన్నాడు. ఈ ఆవిష్కరణాధ్యక్షుడు అరదమున అసలైన కత్తి పట్టిన అభినవ ఖడ్గన అని, అతన్ని కుర్చీలో కూర్చోబెట్టి మొహాన గాట్లు పెట్టరాదని అన్నాడు. మధ్యాహ్న మంచుకలికలు ఆవిష్కరణ శంఖారావం సల్పకపోతే, అధమ మధ్యముల ఆత్మలు శాంతింపవన్నాడు. వారి పబ్బాలు కరువున పండునని, కోరికలు పెరుగు ధరల ఎగిరిపోవునని, కట్టలేని ఫీజులు, కట్టాల్సిన అద్దెలు బాకీలై బకాయిపడునన్నాడు. మధ్యములంతా, గడ్డాలు పెరిగి, చిరుగులు కుట్ట బడని కట్టు బట్టలతో వీధిన పడదురని, అరిగిన చెప్పులు రోడ్డున తెగిరోగాల ధర్మాసుపత్రుల పాల్పడురని అన్నాడు.

కావ్యరచనకైనా, కళాసమితి కార్యక్రమాలకైనా, క్షురకర్మలకైనా కత్తిపట్టిన కొన్ని అభయ హస్తాల ఆశీస్సులు అవసర మన్నాడు. రక రకాల కత్తులు సభా ప్రాంగణాన పలుమార్లు పరికించు వచ్చు సమయాన కవన రంగాన కత్తి ఝుళిపించి, కవితను చిందించాలి కాని, బాయినెట్లలా పోలీసుల ఒరల పాసగి పోకూడదన్నాడు. కలం ఖడ్గం, కలం చాకు, కలం బాకు, కలం కత్తి పీటల మధ్య, గీసి పడేసిన రేజర్ బ్లేడులా మిగిలి పోకూడదన్నాడు.

కార్యదర్శి కర్కశ బోధనలు కవికుమార్ ఆశల ఆత్మీయతలని హరించి వేశాయి. భావనల బంధించి, ఆదర్శాన్ని అణగార్చి వేసే కఠోర జీవి తప్ప కార్పణ్య క్షేత్ర యాత్రల దేల్చాయి. కళ్లబడిన మరొకరి సమస్యలు కవితలు విరజిమ్మగా, తనదాకా వస్తే, కనుకొలకుల కన్నీళ్లు కదలాయి కవికుమార్‌కి! అతని రెండు వేపుల పదును కలం కత్తి తుప్పున తడవగా, పిట్లిన కడిపాళి రెండు నాలుకల బుసల కొట్టింది.

* * *

వారం పదిరోజాలుగా, సుమలత సువిశాల నేత్రాల గురించే ఆలోచిస్తున్నాడు రమణమూర్తి. ఆమె కలువ కనులలో తీర్చిన కాటుక రేఖలు కొద్ది రోజాలలో కార్పణ్య రేఖల్లా తోస్తున్నాయి అతనికి. చంచల నేత్రాలు, చంచలంగానే అగుపించాయి. మూడుసార్లు ఫోను చేసినా పలకక ఆమె ఫోను పెట్టేసిన తీరు, తీవ్రమైన వేదనకి గురిచేస్తోంది. కాచి కల్పించుకొన్న లావణ్య సీమలో, పల్లవించిన భావకుసుమాలను, కుసుమకోమలి కరకు కాల రాచి కదలిపోగా, తరగతుల తారతమ్యంతో తల్లడిల్లి పోతున్న రమణమూర్తి గది ముందు, కానిస్టేబిల్ అవతరించి సమన్ ఒకటి అందించి వెళ్లి పోయడు.

విధి నిర్వహణ సల్పుతున్న బాధ్యతా యుతపు ప్రభుత్వ ఉద్యోగి విధికి అంతరాయం కలిగిస్తూ, అసభ్యంగా మాట్లాడి, అవమానపరచి, బాధ్యతా రహితంగా ప్రవర్తించిన కారణంగా, ఫలానా రోజు ఫలాని కోర్టులో సంజాయిషీ యిచ్చుకోవాలని తాఖీదు!

ఒక్కసారిగా అతని మానసాకాశంలో పిడుగులు విరజిమ్మబడి వేదనానల జ్వాలలు రేగాయి. రుధిర ధారల్లాంటి ఆ జ్వాలలకి, స్వాతంత్ర్య సరణి, యిగిరి యింకి పోయింది. సామాన్యుల హక్కుల బుక్కులు, పుటల పొక్కులై నఖచిత్రాల దేలాయి. కాచి రక్షించాల్సిన కనకంబు సీమన కాట్లకుక్కలు కసిగా తరుముగా, పౌరహక్కులను ఊతగా కొని కదిలి వెడలలేని మనస్సు కొరతపడింది. మేధ మూగబోయి మొద్దు బారిపోతూంటే, నీతుల శ్రీరంగాల సింగినాదాలు,జీలకర్రలు రాల్చసాగాయి. మనసు ఉగ్గబట్టుకొని పరిష్కారపథాన్వేషణమున, కొనుగోలు న్యాయానికై, న్యాయవాది కొలువు చేరాడు. నల్లకోటుకు నజరానాల నర్పించాడు.

"కాన్‌స్టిట్యూషన్ కళల దిద్దిన అంబేద్కరుడు కూడ మిమ్మాదుకోలేడు. సిసలైన సిఫారసో, తృణ ఫణాల పణపథమో తప్ప, మీకు వేరు గతి లేదు" అన్నాడు ఫండమెంటల్ రైట్స్ పట్టి పుకిలించిన సొలిసిటర్!

కొనుగోలుల న్యాయం కొరుకుడు పడకపోగా, చేరికొలిస్తే కొసరు దక్కుతుందేమోనని, పోలీస్ స్టేషన్ చేరి, దొరగారి సన్నిధిన దోరగా నిలచి అంజలి ఘటించాడు. అంజలులందుకొని, అహంకారాన అదిలించి వేశాడు దొరగారు. ఆగ్రహ ఆవేశాలను, అరుపుల జేర్చి ఆడుకున్నాడు - తూలనాడాడు! "మఫ్టీలోనే మర్యాద నివ్వాలే, యూనిఫారంలో వున్నాడని తెలీదా యూస్‌లెస్ ఫెలో" అన్నాడు. మాట మంటల సిగిరెట్ల మండించి, "పోలీస్ స్టేషన్ ముందు పోలీసుని అవమానపర్చటానికి నీకెన్ని దమ్ములు"అని పొగల నూదాడు.


మఫ్టీలో మర్యాదలున్నాయిని ఒప్పుకున్నాడు రమణమూర్తి. యూనిఫారంలో యూస్‌లెస్ ఫెలోసుంటారని తెలీదన్నాడు. దమ్ములున్నా అవమానపరచ లేదని, వీలయితే విషయం తెలిసిన శాంతి భద్రతల దొరగార్ని సంప్రదించ మన్నాడు. వాడెవడంటూ, మరిన్ని సిగరెట్ మంటల, మరింత పొగల జిమ్మాడు దొరగారు. ట్రాఫిక్ పోలీసులకు "లా అండ్ ఆర్డర్" లవలేశమైనా వర్తించదన్నాడు. నీ జాతకం నా చేతనుండగా, మధ్యన వాడి భావ్యమెందుకని కేస్ ఫైల్ కరతలామలకం చేశాడు. దేశాన్ని, కార్మికాభివృద్ధిన కడతేర్చు, కార్మిక కర్మల రథసారథి విశ్వనాథరావు, స్రష్టద్రష్టయైన మధ్యాహ్న మార్తాండ కవికుమారుడి సవితాస్టేటు మెంట్లు నిలువునా మండించి, కళ్లు బైర్లు క్రమ్మించాయి రమణమూర్తికి. మట్టి గరచిన కవికుమార్‌ని తట్టిలేపి, దుమ్ముదులిపి, విశ్వనాథుడి మొహాన వెలయు చెమటల చేతి రుమాల తుడచి, "మే ఐహెల్ప్ యూ?" అంటూ మెడసాచి నుంచున్న కనకసభాపతి, మెడపట్టి గెంటాడని, సంబంధం లేని విషయంలో తలదూర్చి తల తిరిగి కనకసభాపతి కాలరుచ్చుకుని ఒకటిచ్చు కున్నాడని వ్రాతలు వ్రాసి వున్నాయి!

అర్థమైంది రమణమూర్తికి!

మంచి మర్యాదలు మట్టిగరుస్తున్న వేళ, విశ్వాసాలు వీగిపోయి ఊహల ఊయల ధరణి చేరగా, ఏ నిర్ణయానికవుతే రాకూడను దకున్నడో, ఆ నిర్ణయాన నిలచి, కుర్చీలో కూలబడి "సరే - కోర్టుకు హాజరవుతాను. మీరొకసారి సూపర్నెంట్ సూర్యారావుగారికి ఫోను చెయ్యండి" అన్నాడు.

ఎకసక్కెంగా నవ్వి ఫోను నెంబరు చెప్పమన్నాడు దొరగారు.

చెప్పాడు రమణమూర్తి.



"ఇరవై ఏళ్ల సర్వీసులో, ఇలాంటి ఎత్తులనెన్నో చూశాను. పెద్ద దొరగారి పేరు చెప్పి పెత్తనం చెలాయించాలనుకుంటే ఫలితం బాగోదు. ఇంటి ఫోను నెంబరు చెప్పినంత మాత్రాన ఇంటల్లుడివై పోతావా?"

"నే నాయన మేనల్లుడివి".

"కంగ్రాచ్యులేషన్స్! మీ మేనమామగారు లైన్లో కొస్తున్నారు ఆగు" అంటూ, ఎర్రెవగా నెంబరు డెల్ చేసిన దొరగారు, హఠాత్తుగా లేచి నుంచొని, "నమస్కారం సార్! నేను ఫలానా ట్రాఫిక్‌ల చినదొరగార్ని మాట్లాడు తున్నాను. ఏం ప్రాబ్లం లేదు సార్! మీ దయసార్ - తప్పకుండా సార్ - అలాగే సార్! అన్నట్లు మీ మేనల్లుడు గారు మీతో మాట్లాడాలంటున్నారు!" అంటూ, రమణ మూర్తికి ఫోను అందించి ఖాజా కనకసభాపతుల కేసి తిరిగి, కన్నుకొట్టివిలాసంగా పెదవుల నవ్వుల పళ్లగొరికారు.

"నేను మామయ్యా - రమణని! కులాసానా?"

"పోలీస్ స్టేషన్లో కూర్చొని నన్ను కులాసాలడిగే స్థితికి వచ్చావురా రమణా ఇంటికి తగలడి అడుగు ఎందులో ఇరుక్కున్నావ్?"

"ఎందులోనూ ఇరుక్కో లేదు మామయ్యా! . చిన దొరగారికి, చీదరగా వుంటే మందులమ్మే వాడిని కదా అని, మందులసంచీ చేత లేక పోయినా లాక్కొచ్చారు! ఆ - నా ఫ్రెండే! కంప్లెయింటా? పెద్దదేం కాదు. అప్పుడప్పుడు వొళ్లు మంటగా వుంటోందిట. ఆకలి ఎక్కువవుతోందిట, తల తిరుగుతోందిట! ఏ మందు శాంపిల్స్ యిద్దామా అని ఆలోచిస్తున్నాను. ధరణిని ఒకసారి పిలుస్తారా మామయ్యా?

"మేడమీద వుంది. ఇప్పుడే వస్తుంది కాని, చినదొరకి ఫోనివ్వు" అన్నాడు సూపరింటెండెంట్ సూర్యారావు.

పరిస్థితి పసికట్టి, రమణమూర్తికి భయభక్తులతో సెల్యూట్ కొట్టి, ఖాజాని కాఫీకి, కనకసభాపతిని కారాకిళ్ళీకి పురమాయించి, సిగరెట్ ప్యాకెట్ అందించి, ఫోనందుకున్నాడు చినదొర!

"చూడు చినదొరా, నీకిన్ని రోగాలు న్నయని నాకు తెలీదు. మందు మానెయ్యటమే నీకు మంచి మందని నా అభిప్రాయం. మావాడి మందు సాంపిల్స్ నమ్ముకొంటే, రోగాలు రోడ్లోని రొచ్చులా పెచ్చుగా పెరిగిపోవటం నిజం! అమ్మాయి వచ్చింది. రమణకి ఫోనివ్వు" అన్నాడు పెదదొరగారు.

ధరణితో మాట్లాడటానికి, ఫోనందుకుంటూంటే, హొళ్ళెందురో గుర్పొడిచింది రమణమూర్తికి! మాడిమసియైన మమతా భావనలపై అమృతపు జల్లు చిలకరింప బడినట్లు, నందనోద్యానాలు తిరిగి చిగిరించి నవపారిజాతాల విరిసినట్టయింది. నవరాగ మాలికలు మనోహర సుమాలికల వెదజల్లాయి. దీప్తి వంతమైన ఆమె కులు, ఆర్ద్రతతో అందించే అప్యాయతలు, పలుచని పెదాలలో, పదిలంగా దాచుకున్న పంచ మమతలు, అతనికి అర్థమవు తున్నాయి.

"ధరణీ"అన్నాడు


"బావా!" అంది ధరణి

"ఫలితాలు తెలిశాయి ధరణీ"

"వింటున్నాను".

"పరాజితుడనయ్యాను".

చిన్నగా నవ్వి అంది ధరణి "సురకన్యల సుమాలలో పరాజితాలుంటాయేమో కానీ, ధరణి జేరిన వాడికి పారిజాతాలే బావా! నీ కోసం వేవేచి వుంటానన్న విషయం మరువ నందుకు సంతోషం! సాయంత్రం ఇంటికి వస్తావుగా"




"కాలేజి ఎగగొట్టెయ్యి ధరణీ! ఇప్పుడే వస్తున్నాను"

ఫోను పెట్టేసి, సమన్ కాగితాన్ని చింపి, ముక్కలని కనకసభాపతి దోసిట బోసి, కాఫీని, కారాకిళ్లీని, కళతప్పిన దొరగార్ని కనుజూడక గదిదాటి గాంధీపథాన పయన మయ్యాడు రమణమూర్తి!

* * *

నవసమాజ నిర్మాణానికి, నవ్యసమాజ పురోగమనానికి, కరదీపికలు రహదారులు. దేశాభివృద్ధి. జీవన ప్రమాణాలు నిర్దిష్ట సూచికలు బాటలు. భవితవ్యపు బంగారు బ్రతుకుల పంటకు నిర్మిత నిలయాలు పథప్రగతులు.

●

(అన్ని కథలకి "అంకితం" అవసరంలేదేమో! బాధతో వెలువడిన కథ కావటంచే, అవసరమనిపించి --)

అంకితం:

ఏ ఊర్లో నవుతే,

విద్యుత్‌ల, మంచినీళ్ల, నీళ్లు లేని పాల సరఫరాలు సక్రమంగా వున్నాయో, రేషన్, పాల కార్డులు వ్యథల గొల్పక వేగంగా అందుతాయో, బిల్లుల, టాక్స్‌ల చెల్లింపుకి క్యూల కుళ్లినా ఫలితమేనా దక్కుతుందో, రకరకాలుగా, రక్షక భటులచే సామాన్యుడెక్కడ భక్షింపబడడో, ప్రజ గోతుల బడక సవ్యంగా సాగిపోయే మార్గపథాలు కలవో, ఆ ఊరి వివిధ శాఖాధికారులకు నమస్సులతో ఇది అంకితం!

ఒక వేళ, అలాంటి ఊరు లేకపోతే,

సమస్యల అపసవ్యాల సామాన్యులందరికీ ఈ సప్తమస్వరం అంకితం! సరిగమలు లేని ఈ సప్తమస్వరాన్ని సామాన్యుడు కూడా కాదు పొమ్మంటే, కార్మికుడికి కథలేమిటని ఏళ్లక్రితమే చేతులు ముడుచుకున్న నా చెవి మెలిబెట్టి, కథ క్రక్కించిన "వై.రాంబాబు - శాయి" జంట రచయితల్లోని, జగమెుండ అసామాన్య 'శాయి' మమతల కిది సవ్యంగానే అంకితం!

– రచయిత.